## విలేఖరులు కావలెను

ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాల వ్యాప్తంగా " శ్రీ ప్రస్థానం దినపత్రికలో " పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, సిసి ఇంచార్జులు, మండల స్థాయి పాత్రికేయులు కావలెను. సమాజంలో జరిగే ప్రతి విషయాన్ని ప్రజల ముంగిటకు తీసుకెళ్లాలనే ఆసక్తి, అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఉంటుంది.

**పెరుమాళ్ళ వర ప్రసాద్**

సంప్రదించవలసిన నంబర్లు

**94916 28386 85220 22029**

**Land Line No : 08517 224194**



RNI Rgd NO : 2020/80757

www.sreeprasthanam.in

# శ్రీ ప్రస్థానం

మన దేశం..మన హక్కు

తెలుగు దినపత్రిక






కర్నూలు సంపుటి : 03 సంచిక : 338 | బుధవారం 06-03-2024 | పేజీలు :04 వెల:రూ.2.00


# ఉజ్జయిని మహంకాళిని దర్శించుకున్న మోడీ

ప్రధాని రాక సందర్భంగా సికింద్రాబాద్‌లో భారీ భద్రత





హైదరాబాద్,మార్చి5: రెండోరోజు తెలంగాణలో పర్యటిస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మంగళవారం సికింద్రాబాద్‌లోని ఉజ్జయిని మహంకాళి అమ్మవారి ఆలయాన్ని దర్శించుకున్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ప్రధానమంత్రి రానున్న వేళ అధికారులు సికింద్రాబాద్ మొత్తం కట్టిదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. ఆలయం మొత్తం నిఘా నీడలోకి వెళ్లిపోయింది. పన్నెండు అంచెల భద్రతను ఏర్పాటుచేశారు. ప్రధానమంత్రి పూజలు చేసే సందర్భంలో ఇద్దరిని మాత్రమే ఆలయంలోకి అనుమతించారు. ఈ క్రమంలో సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి అమ్మవారిని దర్శించుకున్నారు. ప్రధాని మోదీ అమ్మవారికి మోదీ ప్రత్యేక పూజలు చేశారు. రాజ్‌భవన్ నుంచి బయలుదేరి సికింద్రాబాద్ వెళ్లిన ప్రధాని మోదీ అక్కడ మహంకాళి అమ్మవారిని దర్శించుకున్నారు. ప్రధానితో పాటు ముఖ్యులకు మాత్రమే ఆలయంలోకి అనుమతించారు. ఆలయం చుట్టు పక్కల ప్రాంతాల్లో భారీ భద్రత ఏర్పాటు చేశారు. ఆలయ అర్చకులు ప్రధాని మోదీకి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. దర్శనం తరువాత హారతి అందజేశారు. శాలువాతో ప్రధానిని సత్కరించి అమ్మవారి చిత్రపటాన్ని ఇచ్చి, వేద ఆశీర్వదం అందజేశారు. సికింద్రాబాద్ మహంకాళి ఆలయంలో అమ్మవారిని దర్శించుకున్న తర్వాత ప్రధాని మోదీ.. సంగారెడ్డి జిల్లాకు బయలుదేరారు.

ముందుగా బేగంపేట విమానాశ్రయానికి చేరుకుని అక్కడి నుంచి ప్రత్యేక హెలికాప్టర్‌లో సంగారెడ్డి చేరుకున్నారు. అక్కడ రూ.9 వేల 21 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు వర్చువల్‌గా చేసారు. రూ.1409 కోట్ల రూపాయలతో నిర్మించిన ఎన్‌హెచ్-161 నాందేడ్ అఖోలా నేషనల్ హైవేని జాతికి అంకితం చేసారు ప్రధాని మోదీ. ఈ పర్యటన కోసం నిన్న ప్రధాని రాజ్ భవన్ లోనే బస చేశారు. ఆయన కోసం రాజ్ భవన్ అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. పటిష్టమైన భద్రత ఏర్పాట్లను దగ్గరుండి పర్యవేక్షించారు.

# ప్రజాస్వామ్యానికి పెనుముప్పుగాకుటుంబ పాలన

మీ కలలను సాకారం చేయడమే మోడీ సంకల్పం

సంగారెడ్డి సభలో ప్రధాని మోడీ








సంగారెడ్డి ,సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం పటేల్ గూడలో ఏర్పాటుచేసిన భారతీయ జనతా పార్టీ విజయ సంకల్ప సభ సభలో ప్రధాని మోడీ ప్రసంగించారు.ప్రధాని మాట్లాడుతూ దేశంలో కుటుంబ పార్టీలకు చరమగీతం పలకండి. దేశం కోసం పనిచేసే పార్టీ బిజెపి. నరేంద్ర మోడీ నాయకత్వంలో మూడోసారి బిజెపి హ్యాట్రిక్ సాధించబోతోంది. మోడీ గ్యారెంటీ ఇచ్చారంట కచ్చితంగా అది జరగాల్సిందే జరిగి తీరుతుంది. 17 సీట్లలో బిజెపిని గెలిపించండి. ఫిర్ ఏక్ బార్ మోడీ సర్కార్. మీ యొక్క ప్రేమ మీ ఆశీర్వాదాన్ని మీ నమ్మకాన్ని ఎప్పుడూ కోల్పోను. ఇది మోదీ గ్యారంటీ. మోడీ గ్యారెంటీ అంటే పూర్తి అయ్యే గ్యారంటీ. మోజీ ఏదైనా చెప్పాడంటే అది చేసి చూపిస్తాడని అన్నారు.నేను మీకు చెప్పాను మనమందరం కలిసి భారతదేశాన్ని ప్రపంచంలోనే నూతన శిఖరాలను తీసుకొని వెళ్తాను. నేడు మీరు చూస్తున్నారు భారతదేశ నేడు ప్రపంచానికి ఆశా కిరణంగా మారి నూతన శిఖరాలను అధిరోహిస్తోంది. విదేశాల్లో తెలుగు భాషకు ఉత్తీర్ణతస్థాయి ఉంది విదేశాల్లో తెలుగువారు చాలామంది ఉన్నారు వాళ్ళని చూస్తుంటే గర్వంగా ఉంది. మిత్రులారా.. జమ్మూ కాశ్మీర్ లో ఆర్టికల్ 376 తీసి వేస్తా మన హామీ ఇచ్చాం ఆ హామీని బిజెపి పూర్తి చేసిందా లేదా.. ఆర్టికల్ 376 పై సినిమాలు సైతం వచ్చాయి. అయోధ్యలో భగవంతుడు రామ మందిరాన్ని గౌరవంగా ప్రశాంత వాతావరణంలో నిర్మించాము. మోదీ గ్యారంటీలు అమలు అయ్యాయా? కాలేవా. ఈరోజు మీకు ఒక గ్యారెంటీ ఇస్తున్నాను.. రాసుకోండి. రాబోయే కొన్ని సంవత్సరాలలో భారతదేశాన్ని ప్రపంచానికే మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా రూపొందించబోతున్నాను. ఈ గ్యారెంటీ కూడా అమలవుతుంది. ఎందుకంటే ఇది మోదీ గ్యారంటీ. మీకందరికీ తెలుసు దేశానికి తెలుసు మోడీ గ్యారెంటీ అంటే గ్యారెంటీగా పూర్తి అయ్యే గ్యారెంటీ. మిత్రులారా.. మోడీ మీకు మీ కుటుంబానికి ఒక గ్యారెంటీ ఇస్తున్నాడు.. పూర్తి చేయబోతున్నా. కాంగ్రెస్ పార్టీ దాని దాని మిత్రపక్ష పార్టీలు మోడీక, మోడీ పైన విమర్శలు చేయడానికి పరిమితమయ్యారు. ఎందుకు విమర్శలు చేస్తున్నారో తెలుసా మీకు.. వారి యొక్క అవినీతి భాండాగారాన్ని బద్దలు కొడుతున్నాను. ఎవరిపైన వ్యక్తిగత ఆరోపణలు చేయడం లేదు. జమ్ము కాశ్మీర్ నుండి తమిళనాడు వరకు ఎక్కడెక్కడ అయితే కుటుంబ పాలన కొనసాగిస్తున్న పార్టీలు ఉన్నాయో అక్కడ పార్ట్ కుటుంబాలు ఆర్థికంగా బలపడుతున్నాయి

# తెలంగాణలో రూ.10 లక్షల కోట్లతో అభివృద్ధి పనులు: కిషన్ రెడ్డి

సంగారెడ్డి: కొత్త రైలు మార్గాలు, విద్యుద్దీకరణ, రైల్వే స్టేషన్లలో ఆధునీకరణ జరిగిందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. బిజెపి విజయ సంకల్ప సభలో కేంద్ర మంత్రి, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి ప్రసంగించారు. తెలంగాణలో 40 రైల్వే స్టేషన్ల ఆధునీకరణ పనులు కేంద్రం చేపట్టిందని స్పష్టం చేశారు. తెలంగాణలో కేంద్రం ఇప్పటివరకు పది



లక్షల కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టిందని తెలియజేశారు. కేంద్రం తెలంగాణకు ఏమీ ఇవ్వటం లేదని కొందరు ఆరోపణలు చేయడం మంచిది కాదని కిషన్ రెడ్డి హితువు పలికారు. బిఆర్ఎస్ స్థానంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని, మార్పు వస్తుందనే ఆలోచనలో ప్రజలు ఉన్నారని, తెలంగాణలో ఏ రకమైన మార్పు కనిపించడంలేదని కిషన్ రెడ్డి దుయ్యబట్టారు. కెసిఆర్ కుటుంబం తెలంగాణను దోపిడీ చేసిందని విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ నేతలు రాహుల్ ట్యాక్స్ పేరుతో వసూళ్లు చేపట్టారని, ఎంపి ఎన్నికల కోసం బిల్డర్లు, కాంట్రాక్టర్ల వద్ద వసూళ్లకు పాల్పడుతున్నారని ఆరోపణలు చేశారు. బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల డిఎన్ఎ ఒక్కటేనని, రెండు పార్టీలకు ఎంఐఎం జత కలిసిందని, కాంగ్రెస్, బిఆర్ఎస్, ఎంఐఎం పార్టీలు తెలంగాణ తెలంగాణ ప్రజలను దోచుకుతిన్నాయని కిషన్ రెడ్డి విమర్శించారు. నిజమైన మార్పు కోసం కుటుంబ పార్టీలకు చరమగీతం పాడాలని సూచించారు. బిఆర్ఎస్ కెటిఆర్‌ను ముఖ్యమంత్రి చేయాలని చూసిందని, కాంగ్రెస్ పార్టీ రాహుల్ గాంధీని ప్రధాని చేయాలని చూస్తోందని ధ్వజమెత్తారు. బిజెపి ఒక్కటే ప్రజల కోసం పని చేసే పార్టీ అని, మరోసారి మోడీ హ్యాట్రిక్ ప్రధాని కాబోతున్నారని ధీమా వ్యక్తం చేశారు. ఈ సభలో ప్రధాని నరేంద్ర మోడీ, రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్, తెలంగాణ బిజెపి ఎంఎల్ఎలు, తదితరలు పాల్గొన్నారు.

## తెలంగాణను కాపాడేందుకే బీఆర్ఎస్‌తో పొత్తు: ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్

హైదరాబాద్: పార్లమెంట్ ఎన్నికల కోసం తెలంగాణలో బీఆర్ఎస్, బీఎస్పీ పొత్తు ఖరారైంది. కలిసి పోటీ చేయాలని ఇరు పార్టీల నేతలు నిర్ణయించుకున్నారు.ఈ మేరకు అధినేత, మాజీ సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావును బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ కలి పొత్తుపై చర్చించారు.అయితే.. తెలంగాణను కాపాడేందుకే బీఆర్ఎస్‌తో పొత్తు పెట్టుకుంటున్నామని బీఎస్పీ



రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ అన్నారు. మంగళవారం బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌తో కలిసి ఆయన మీడియా ముందు మాట్లాడారు .బీఆర్ఎస్, బీఎస్పీ చాలా అంశాల్లో కలిసి పని చేసింది. అందుకే లోక్సభ ఎన్నికల్లో కలిసి పోటీ చేయాలని నిర్ణయించాం. కేవలం ఆర్ఎస్ ప్రవీణ్‌తోనే ఇప్పుడు మాట్లాడాం. రేపు బీఎస్పీ అధినేత్రి మాయవతితో మాట్లాడతా. కచ్చితంగా కలిసి పోటీ చేస్తాం. సీట్ల పంపకాలపై త్వరలోనే ప్రకటన చేస్తాం అని కేసీఆర్ చెప్పారు.

# నేటికీ మంచినీటికి నోచుకోని పదిలక్షల ఆవాసాలు

తెలంగాణలో గ్రామీణ నీటి సరఫరాకి సహకరించండి

జల్‌జీవన్ మిషన్ ద్వారా నిధులు కేటాయించాలి

ప్రధాని మోడీకి వినతిపత్రం అందచేసిన సిఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్,మార్చి5: రెండు రోజుల తెలంగాణ పర్యటనకు విచ్చేసిన ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పలు అంశాలకు సంబంధించి విజ్ఞప్తులు అందచేశారు. వాటిని సానుకూలంగా పరిశీలించి పరిష్కరించాలని కోరారు. రాష్ట్రంలో నూటికి నూరు శాతం ఇంటింటికీ నల్లా నీటిని అందించేందుకు కేంద్ర ప్రభుత్వం ఆర్థిక సాయం అందించాలని కోరారు. దాదాపు పది లక్షల కుటుంబాలకు ఇప్పటికీ నల్లా నీళ్లు అందటం లేదు. సమీపంలోని నీటి వనరుల ద్వారా గ్రామాలకు రక్షిత మంచినీటిని సరఫరా చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జల జీవన్ మిషన్ నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేస్తున్నట్లు వెల్లడించారు. ఎన్టీపీసీలో 4000 మెగావాట్ల విద్యుత్తు ఉత్పత్తి సామర్థ్యం ఉంటే గత ప్రభుత్వం 1600 మెగావాట్లు మాత్రమే సాధించింది. మిగిలిన 2400 మెగావాట్ల ఉత్పత్తికి కేంద్ర ప్రభుత్వం సహకరించాలి. రాష్ట్ర ప్రభుత్వం తరపున అన్ని అనుమతులు ఇస్తామని తెలిపారు. హైదరాబాద్ మెట్రో విస్తరణ అభివృద్ధికి, మూసీ ప్రక్షాళన రివర్ ఫ్రంట్ అభివృద్ధికి సహకరించండి. తుమ్మిడిహెట్టి ఎత్తిపోతల ప్రాజెక్టు నిర్మాణానికి తెలంగాణ ప్రభుత్వం సిద్ధంగా ఉంది. భూసేకరణ, నీటి వాటాల విషయంలో మహారాష్ట్ర ప్రభుత్వాన్ని ఒప్పించేందుకు ప్రధాని జోక్యం చేసుకోవాలి. హైదరాబాద్-శ్రీశైలం జాతీయ రహదారిపై అమ్రాబాద్ ఫారెస్ట్ ఏరియా మీదుగా ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి సహకరించాలి. 2022-23లోనే కేంద్ర ప్రభుత్వం డీపీఆర్ తయారీకి రూ,3 కోట్లు మంజూరు చేసింది. రూ.7700 కోట్ల అంచనా ఖర్చయ్యే ఈ ప్రాజెక్టును మంజూరు చేయాలి. ఈ కారిడార్ తో అటు శ్రీశైలం వెళ్లే యాత్రికులతో పాటు హైదరాబాద్ నుంచి ఏపీలోని ప్రకాశం జిల్లా వరకు 45 కిలోమీటర్ల దూరం తగ్గుతుంది. దక్షిణ తెలంగాణ వైపు రవాణ మార్గాలు విస్తరిస్తాయని సిఎం తన లేఖలో పేర్కొన్నారు. ఇకపోతే హైదరాబాద్- రామగుండం, హైదరాబాద్-నాగ్పూర్ రహదారి పెరక్షణ శాఖ భూముల మీదుగా ఎలివేటేడ్ కారిడార్ల నిర్మాణానికి అనుమతి ఇచ్చినందుకు కేంద్ర ప్రభుత్వానికి ముఖ్యమంత్రి ధన్యవాదాలు తెలిపారు. వీటితో పాటు కారిడార్ల నిర్మాణానికి కంటోన్మెంట్ ఏరియాలో 178 ఎకరాలు, 10 టీఎంసీల కేశవపురం రిజర్వాయర్ నిర్మాణానికి పొన్నాల గ్రామ సమీపంలోని 1350 ఎకరాల మిలిటరీ డెయిరీ ఫామ్ ల్యాండ్స్ రాష్ట్రానికి బదిలీ చేయాలని కోరారు. లీజు గడువు ముగిసిన శామీర్ పేటలో ఫీల్డ్ ఫైరింగ్ రేంజ్ 1038 ఎకరాల భూములను తిరిగి అప్పగించాలన్నారు. ఐఐటీ, నల్సార్, సెంట్రల్ యూనివర్సిటీ తో పాటు ఎన్నో పేరొందిన పరిశోధన, ఉన్నత విద్యా సంస్థలు హైదరాబాద్ లో ఉన్నాయి. అత్యున్నత విద్యా సంస్థలు అందరికీ అందుబాటులో ఉండాలని ప్రతి రాష్ట్రంలో ఒక ఐఐఎం నెలకొల్పాలనేది కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా ఎంచుకుంది. అందులో భాగంగా హైదరాబాద్ లో ఐఐఎం నెలకొల్పాలన్నారు.

# ప్రొఫెసర్ సాయిబాబా నిర్దోషి

మావోయిస్ట్ సంబంధాలను తోసిపుచ్చిన హైకోర్టు

నిర్దోషిగా విడుదల చేస్తూ ఆదేశాలు

ముంబై,మార్చి5 :మావోయిస్టులతో సంబంధాల కేసులో ఢిల్లీ యూనివర్సిటీ మాజీ ప్రొఫెసర్ సాయిబాబాకు భారీ ఊరట లభించింది. సాయిబాబాతో పాటు మరో ఐదుగురిని బాంబే హైకోర్టు నిర్దోషులుగా ప్రకటించింది. ఆయనకు విధించిన జీవిత ఖైదును రద్దు చేస్తూ మంగళవారం న్యాయస్థానం తీర్పు వెల్లడించింది. దీంతో కొన్నేళ్లుగా జైలులో ఉన్న సాయిబాబా త్వరలో నాగ్‌పూర్ సెంట్రల్ జైలు నుంచి విడుదల కానున్నారు. ఢిల్లీ యూనివర్సిటీలో ప్రొఫెసర్ గా పనిచేస్తున్న సాయిబాబాను 2017లో గడ్చిరోలి సెషన్స్ కోర్టు దోషిగా తేల్చింది. దేశంపై యుద్ధం చేసే కార్యకలాపాలకు పాల్పడినందుకు దోషులుగా నిర్ధారించింది. అప్పటినుంచి ఆయన జైలులోనే ఉంటున్నారు. అయితే సెషన్స్ కోర్టు ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ సాయిబాబా, ఇతరులు చేసిన అప్పీల్‌పై బాంబే హైకోర్టు నేడు తీర్పు వెలువ రించింది. నాగ్‌పూర్ సెషన్స్ కోర్టు తీర్పును న్యాయమూర్తులు వినయ్ జోషి, వాల్మీకి ఎస్ఏ మెనెజెస్‌లతో కూడిన ధర్మాసనం కొట్టివేసింది. నిందితులపై కేసును నిరూపించడంలో ప్రాసిక్యూషన్ విఫలమైందని న్యాయమూర్తులు వినయ్ జోషి, వాల్మీకి ఎస్ఏ మెనెజెస్‌లతో కూడిన ధర్మాసనం పేర్కొంది. యాభై నాలుగేళ్ల సాయిబాబా వీల్‌చైర్‌కే పరిమితమైన దివ్యాంగుడు. ఢిల్లీ విశ్వవిద్యాలయంలోని రామ్ లాల్ ఆనంద్ కళాశాలలో ఇంగ్లీష్ ప్రొఫెసర్‌గా సాయిబాబా చాలాకాలం పనిచేశారు. మావోయిస్టులతో సంబంధాలున్నట్టు ఆరోపణలపై జైలుపాలు కావడంతో 2021 ఫిబ్రవరిలో అసిస్టెంట్ ప్రొఫెసర్ ఉద్యోగం నుంచి ఆయనను తొలగించారు. ఈ క్రమంలో ఆయన కోర్టులోనే పోరాడారు.

# ముగిసిన ప్రధాని మోడీ రెండ్రోజుల పర్యటన

హైదరాబాద్ నుంచి ఒడిషా కు వెళ్లిన మోడీ

బేగంపేటలో ఘనంగా వీడ్కోలు పలికిన గవర్నర్, సిఎం రేవంత్



హైదరాబాద్,మార్చి5: తెలంగాణలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ రెండు రోజుల పర్యటన ముగిసింది. సాయంత్రం సంగారెడ్డి నుంచి బేగంపేట విమానాశ్రయానికి చేరుకున్న మోదీకి గవర్నర్ తమిళసై, సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్‌లు వీడ్కోలు పలికారు. ఆపై బేగంపేట ఎయిర్‌పోర్ట్ నుంచి ఒరిస్సాకు ప్రధాని బయలుదేరి వెళ్లారు. రాష్ట్రంలో రెండు రోజుల పర్యటనలో భాగంగా పలు అభివృద్ధి పనులకు మోదీ శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. సోమవారం ఆదిలాబాద్‌లో పర్యటించిన మోదీ.. రూ.6 వేల కోట్ల విలువైన పలు ప్రాజెక్టులను ప్రధాని ప్రారంభించారు. అంబారీ - ఆదిలాబాద్ - పింపాలకుట్టీ రైల్వే విద్యుద్దీకరణను జాతికి అంకితం చేశారు. మంచిర్యాల జిల్లా రామగుండంలోని ఎన్టీపీసీ రెండో థర్మల్ పవర్ యూనిట్‌ను వర్చువల్‌గా ప్రారంభించారు. అలాగే మంగళవారం ఉదయం సికింద్రాబాద్ ఉజ్జయినీ మహాంకాళీ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అక్కడి నుంచి సంగారెడ్డికి బయలుదేరి వెళ్లిన ప్రధాని పటాన్‌చెరులోని పటేల్ గూడ చేరుకుని పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. దాదాపు రూ.7వేల కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. అక్కడ ఏర్పాటు చేసిన సభలో మోదీ ప్రసంగించారు. అనంతరం సంగారెడ్డి నుంచి బయలుదేరి బేగంపేట విమానాశ్రయానికి చేరుకుని అక్కడి నుంచి ఒరిస్సాకు ప్రధాని మోదీ పయనమయ్యారు. కాగా... ప్రధాని మోదీ పర్యటనకు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ దూరంగా ఉండగా... ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాత్రం పాత ఆనవాయితీని కొనసాగించారు. ఆదిలాబాద్ సభలో పాల్గొనడమే గాకుండా ప్రధానిని పెద్దన్నయ్యగా సీఎం సంబోధించారు. అయితే రేవంత్ వ్యాఖ్యలపై బీఆర్ఎస్ నేతలు తీవ్ర విమర్శలు గుప్పిస్తున్నారు.

శ్రీ ప్రస్థానం

సంపాదకీయం

## టార్గెట్ సౌత్ వ్యూహం ఏంటీ

ఊరకరారు మహానుభావులు-అన్నట్టుగా అగ్రనాయకులు ఒక రాష్ట్రానికి వచ్చారంటే చాలా ముందు వెనుక ఆలోచిస్తారు. పైగా.. 'మీకిది-మాకది' అన్నట్టుగా మారిపోయిన రాజకీయాల్లో నాయకులు ఊరికేనే ఏమీ చేయరు. ఈ నేపథ్యంలో అత్యంత బిజీ షెడ్యూల్‌లో కూడా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మూడు రోజుల పాటు దక్షిణాది రాష్ట్రాల్లో పర్యటనను పెట్టుకున్నారు. వరుసగా ఆయన మూడు రాష్ట్రాల్లో పర్యటించనున్నారు. తెలంగాణ, తమిళనాడు, ఒడిశా రాష్ట్రాలకు ఎనలేని ప్రాధాన్యం ఇచ్చారు. దీని వెనుక చాలానే వ్యూహం ఉందని అంటున్నారు పరిశీలకులు. తెలంగాణలో గత ఏడాది డిసెంబరులో అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. అధికారంలోకి రావాలని భారతీయ జనతా పార్టీ నిర్ణయించుకుంది. అయితే, అనూహ్యంగా ఈ వ్యూహం సక్సెస్ కాలేదు. కానీ, అనుకున్నస్థాయి కంటే కూడా ఎక్కువ స్థానాలు గెలుచుకుని.. బీజేపీ బలపడుతోందనే సంకేతాలు పంపించింది. ఇప్పుడు పార్లమెంటు ఎన్నికలకు రంగం సిద్ధమైంది. మొత్తం తెలంగాణ 17 పార్లమెంటు స్థానాలు ఉన్నాయి. వీటిలోనూ ఎస్సీ, ఎస్టీలు ఉన్న ఆదిలాబాద్, ఖమ్మం, మహబూబ్‌నగర్ వంటి కీలకమైన లోక్ సభస్థానాలపై రాజకీయ పక్షాల దృష్టి ప్రధానంగా ఉంది. ఈ నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోడీ తెలంగాణలో పర్యటన.. పైగా ఆదివాసీలు ఎక్కువగా ఉన్న ఆదిలాబాద్‌లో 56 వేల కోట్ల రూపాయల అభివృద్ధిపనులకు శంకు స్థాపనలు వంటివి రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకున్నారు. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో కనీసంలో కనీసం.. 17 స్థానాలకుగాను 10 చోట్ల అయినా విజయం దక్కించుకుని తీరాలన్న లక్ష్యాన్ని నిర్దేశించుకున్న దరిమిలా.. ప్రధాని పర్యటనకు అత్యంత ప్రాధాన్యం ఏర్పడింది. ఇక, ఆయన సోమవారం ఒక్కరోజుతోనే తన పర్యటనను ముగించుకోవడం లేదు. మంగళవారం మరోసారి తెలంగాణకు రానున్నారు. హైదరాబాద్ లో పలు అభివృద్ధి పనులకు మళ్లీ శ్రీకారం చుట్టనున్నారు. అదేవిధంగా సంగారెడ్డి జిల్లాలో కూడా ప్రధాని పర్యటిస్తారు. ఇదంతా కూడా ఎన్నికల వ్యూహంలో భాగంగానే జరుగుతున్న పర్యటనగా రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. తమిళనాడులోనూ ఈ సారి.. బలమైన పక్షంగా బీజేపీ ఎదగాలని నిర్ణయించుకుంది. ఈ రాష్ట్రంలో లోక్‌సభ స్థానాలు 39 ఉన్నాయి. గత 2019 ఎన్నికల్లో ఎన్డీయే కూటమి కేవలం ఒకే ఒక్క స్థానంలో విజయం దక్కించుకుంది. దీంతో వచ్చే ఎన్నికల నాటికి ఇక్కడ బలంగా పుంజుకోవాలని భావిస్తున్న బీజేపీ.. ప్రత్యేక దృష్టి పెట్టింది. "కాశీ తమిళ సంగమం" పేరుతో ప్రత్యేక కార్యక్రమాన్ని కూడా నిర్వహించి.. ఇక్కడి వారిని కాశీకి తీసుకువెళ్లి విశ్వనాథుని దర్శనం చేయించడంతోపాటు.. వారితో ప్రధాని మమేకమయ్యారు. ఇక, కొన్నాళ్ల కిందట ప్రధాని మోడీ ఇక్కడ నుంచి పోటీ చేయాలని భావిస్తున్నట్టు వార్తలు వచ్చాయి. అయితే, ఆయన మూడోసారి కూడా వారణాసినే ఎంచుకున్నారు. రేపు ఒకవేళ.. మరో నియోజకవర్గం నుంచి పోటీ చేయాలని బావిస్తే.. ఆల్టర్నేట్‌గా తమిళనాడునే ఎంచుకునే అవకాశం ఉన్న నేపథ్యంలో ప్రధాని తమిళనాడు పర్యటనకు అత్యంత ప్రాధాన్యం పెరిగింది. ఒడిశాలోనూ ప్రధాని పర్యటించనున్నారు. ఇక్కడ ఈ ఏడాది ఏపీతోపాటు అసెంబ్లీ ఎన్నికలు జరగను న్నాయి. పైగా ఇక్కడ బీజేపీకి తెలంగాణలో మాదిరిగా బలమైనవాయిస్ వినిపించే నాయకులు కూడా ఉన్నారు. మరోవైపు.. అధికార బీజేడీలో నాయకత్వ పరిస్థితి డోలాయమానంలో ఉంది. సీఎం నవీన్ పట్నాయక్ వృద్ధుడు కావడం, అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటుండడం.. తమిళనాడుకు చెందిన ఓ ఐఏఎస్ అధికారినీ వీఆర్ ఎస్ తీసుకునేలా ప్రోత్సహిం చి ఆయనకు పార్టీ పగ్గాలు అప్పగించడం వంటి పరిణా మాలు ఆసక్తిగా మారాయి. ఈ నేపథ్యంగా ఆ గ్యాప్‌ను తమకు అనుకూలంగామార్చుకుని పార్లమెంటు, అసెంబ్లీ ఎన్నికల్లో మేలు చేకూర్చుకునే వ్యూహంతో ప్రధాని ఇక్కడ పర్యటనలకు షెడ్యూల్ ఖరారు చేసుకున్నారనేది పరిశీలకుల అంచనా.

## 'జై శ్రీరాం' అంటూనే ఆకలితో చావాలనుకుంటున్నారు: మోదీపై రాహుల్ ఫైర్



భోపాల్: ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై కాంగ్రెస్ అగ్రనేత, వయనాడ్ ఎంపీ రాహుల్ గాంధీ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఓ వైపు దేశంలో నిరుద్యోగం, ఉపాధి లేక ఆకలి చావులు పెరిగిపోతున్నాయని..మరోవైపు ప్రధాని మోదీ మాత్రం 'జై శ్రీరామ్ అంటూ నినాదాలు చేయాలని చెబుతున్నారని మండిపడ్డారు. ప్రజలతో 'జై శ్రీరాం' అని చెప్పిపిస్తూ.. వారు ఆకలితో చనిపోవాలని ప్రధాని కోరుకుంటున్నారని ఆరోపించారు.మంగళవారం మధ్యప్రదేశ్‌లోని సారంగ్‌పూర్‌లో భారత్ జోడో న్యాయ యాత్ర యాత్రలో భాగంగా రాహుల్ ఈ వ్యాఖ్యలు చేశారు.. యాత్రలో భాగంగా రాహుల్‌కు ' మోదీ, మోదీ, జై శ్రీరాం' అనే నినాదాలతో బీజేపీ కార్యకర్తలు వ్యంగ్యంగా ఆహ్వానం పలికారు.బీజేపీ శ్రేణుల చర్యపై స్పందించిన రాహుల్.. మోదీపై విమర్శలు గుప్పించారు. దేశంలో నిరుద్యోగం పెరిగిపోతుందని, ఉద్యోగాలు లేక యువత సోషల్ మీడియాలో రోజంతా రీల్స్ చూస్తూ గడుపుతున్నారని అన్నారు. 'మీరు రోజంతా ఫోన్‌లు చూస్తూ.. జై శ్రీరామ్ అని నినాదాలు చేసి, ఆకలితో చనిపోవాలని ప్రధాని కోరుకుంటున్నారు' అని ఆరోపించారు.కేంద్ర ప్రభుత్వ అగ్నివీర్ పథకంపై రాహుల్ మాట్లాడుతూ..

గతంలో సాయుధ దళాలు యువతకు రెండు హామీలు ఇచ్చాయని, యువతకు పెన్షన్ ఇవ్వడంతోపాటు వారు మరణిస్తే సరైన గౌరవం పొందుతారని చెప్పినట్లు గుర్తు చేశారు. ప్రస్తుతం అగ్నివీర్ పథకం కింద నలుగురిని తీసుకొని ముగ్గురిని వదిస్తారని.. ఆ ముగ్గురిలో ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలే ఉంటారని విమర్శించారు.పాకిస్తాన్‌తో పోలిస్తే భారతదేశంలో నిరుద్యోగం రెట్టింపుగా ఉందని రాహుల్ అన్నారు. ఆదివారం గ్వాలియర్‌లో భారత్ జోడో న్యాయ్ యాత్ర మధ్య జరిగిన బహిరంగ సభలో కాంగ్రెస్ నేత మాట్లాడుతూ.. భారత్‌లో నిరుద్యోగం 23 శాతంగా ఉంటే పాక్‌లో 12 శాతం ఉందన్నారు. బంగ్లాదేశ్, భూటాన్‌ల కంటే దేశంలో నిరుద్యోగ యువత సంఖ్య ఎక్కువగా ఉందని, భారతదేశ నిరుద్యోగిత రేటు గత 40 ఏళ్లలో ఇదే అత్యధికమని ఆయన పేర్కొన్నారు.

## భారత బలగాలకు మాల్దీవుల అధ్యక్షుడి అల్టిమేటం

మాలె: మాల్దీవులు అధ్యక్షుడు మహమ్మద్ ముయిజ్జు మరోసారి భారత్‌పై తన అక్కసును వెళ్లగక్కాడు. మే 10 తర్వాత భారత్‌కు చెందిన ఓ ఒక్క మిలిటరీ సిబ్బంది తమ దేశంలో ఉండకూదని తెలిపారు.కనీసం సివిల్ డ్రెస్సుల్లో కూడా తమ భూభాగంలో తిరగడానికి వీలు లేదంటూ మంగళవారం పేర్కొన్నారు. సైనిక సహకారంపై చైనాతో మాల్దీవులు కీలక ఒప్పందం కుదుర్చుకున్న గంటల వ్యవధిలోనే ముయిజ్జు ఈ తీవ్ర వ్యాఖ్యలు చేయడం గమనార్హం'భారత సైన్యం ఉపసంహరణలో మా ప్రభుత్వం విజయం సాధించింది. కానీ దీనిని చూసి తట్టుకోలేని కొంతమంది (విపక్షాలు) తప్పుడు విషయాలను వ్యాప్తిచేస్తున్నారు. కొత్త ట్విస్ట్‌లు పెట్టేందుకు ప్రయత్నిస్తున్నారు. ఇండియన్ మిలిటరీ ఇక్కడి నుంచి వెళ్లడం లేదని.. వారు తమ యూనిఫామ్‌లను పౌర దుస్తులుగా మార్చుకొని మళ్లీ తిరిగి వస్తున్నారని ఆరోపిస్తున్నారు. కానీ అలాంటి అనుమానాలేం పెట్టుకోవద్దు. మే 10 తర్వాత భారత బలగాలు మాల్దీవుల్లో ఉండవు. యూనిఫామ్‌లో అయినా లేదా సివిల్ దుస్తుల్లోనూ ఎవరిని ఉండనివ్వం' అని స్పష్టం చేశారు.మాల్దీవులలోని మూడు వైమానిక స్థావరాల్లో ఒకదానిలో విధులు నిర్వర్తిస్తున్న భారత సైనిక సిబ్బందిని మార్చి 10లోగా మిగతా రెండు స్థావరలాల్లోని బలగాలను మే 10 నాటికి వెనక్కి వెళ్లిపోవాలని మాల్దీవులు విదేశాంగమంత్రిత్వ శాఖ తెలిపింది. దీనిపై ఢిల్లీలో ఫిబ్రవరి 2న ఇరు దేశాల ప్రతినిధులు సమావేశమయ్యారు. తమ బలగాల స్థానంలో సమర్థులైన సాంకేతిక సిబ్బందిని నియమించేందుకు భారత్ పెట్టిన షరతును మాల్దీవులు అంగీకరించింది. దీంతో గతవారమే మాల్దీవుల్లో బాధ్యతలు స్వీకరించడానికి భారత సాంకేతిక బృందం అక్కడికి చేరుకుందికాగా



మాల్దీవుల్లో మూడు వైమానిక స్థావరాల్లో 88 మంది భారత మిలిటరీ సిబ్బంది విధులు నిర్వర్తిస్తున్నారు. వీరు రెండు హెలికాప్టర్లు ఒక డోర్నియర్ విమానాల ద్వారా గత కొన్ని సంవత్సరాలుగా మాల్దీవుల ప్రజలకు మానవతా సాయం, వైద్యం కోసం తరలింపు వంటి సేవలను అందిస్తున్నారు. అయితే ముయిజ్జు గత సంవత్సరం అధికారంలోకి వచ్చిన తర్వాత భారత్‌పై వ్యతిరేక వైఖరిని అవలంభిస్తున్నారు.

## అలా చేయకుంటే హామీల అమలుకు తూట్లు పొడిచినట్లే.. సీఎం రేవంత్ రెడ్డికి హరీశ్‌రావు బహిరంగ లేఖ..

హైదరాబాద్,మార్చి5 ,200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్ పథకంలో జరుగుతున్న పొరపాట్ల కారణంగా పేద ప్రజలకు అన్యాయం జరుగుతున్నదని ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆవేదన వ్యక్తం చేశారు. ఒక రేషన్ కార్డులో పేరున్న వారు రెండు మూడు కుటుంబాలుగా విడిపోయి బతుకుతున్నారని.. వారందర్నీ ఒకే కుటుంబంగా లెక్కకట్టడం సరైన పద్ధతి కాదని అన్నారు. ఎన్ని కుటుంబాలు ఉంటే అన్ని కుటుంబాలకు ఈ పథకాన్ని వర్తింపజేయాలని కోరారు. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డికి బహిరంగ లేఖ రాశారు.తెలంగాణ రాష్ట్రంలో 200 యూనిట్ల లోపు విద్యుత్ వాడుకునే వినియోగదారులకు ఎలాంటి బిల్లు వసూలు చేయవద్దనే ప్రభుత్వ పథకంలో జరుగుతున్న పొరపాటు వల్ల లక్షలాది మంది అర్హులకు అన్యాయం జరుగుతున్న విషయాన్ని మీ దృష్టికి తెస్తున్నాను. కేవలం 200 యూనిట్ల వరకు వినియోగించిన వారికి అధికారులు జీరో బిల్లు ఇస్తున్నారు. కానీ ఒక్క యూనిట్ ఎక్కువ వచ్చినా సరే, మొత్తం 201 యూనిట్లకు బిల్లు



వసూలు చేస్తున్నారు. వినియోగదారులు ప్రతీ రోజు పొద్దున లేచి తాము ఎంత కరెంటు కాలుస్తున్నాం? మీటర్ ఎంత తిరుగుతుంది? అనేది గమనించుకోవాల్సిన పరిస్థితి తెచ్చారు. తానివ్వాల ఫ్యాన్ వేసుకోవాలా? వద్దా? లైట్ వేసుకోవాలా? వద్దా? అనేది మీటర్ రీడింగ్ చూసి నిర్ణయించుకోవాల్సిన దుస్థితికి పేదలను నెట్టడం బాధాకరం. కాబట్టి 200 యూనిట్ల కన్నా ఎక్కువ కరెంటు వాడినప్పటికీ, పై యూనిట్లకు మాత్రమే బిల్లు వేసే విధంగా నిబంధనలు రూపొందించాలని కోరుతున్నాను. 200 యూనిట్లు దాటితే, 200 యూనిట్ల వరకు అయ్యే భారాన్ని ప్రభుత్వమే భరించి, మిగతా యూనిట్ల ధరను వినియోగదారుడు చెల్లించే విధంగా బిల్లింగ్ వ్యవస్థలో మార్పులు చేయాలని విన్నవించుకుంటున్నాను.తెలంగాణ రాష్ట్రంలో 90 లక్షల మంది తెల్లరేషన్ కార్డులుంటే, ప్రభుత్వం కేవలం 30 లక్షల మందికి మాత్రమే ఈ పథకాన్ని అమలు చేస్తున్నది. మిగతా 60 లక్షల మందికి తీవ్ర అన్యాయం జరుగుతున్నది. హైదరాబాద్ నగరంలో కూడా 30 లక్షల మంది పేదలుంటే, కేవలం 10 లక్షల మందికే పథకం అమలు చేయాలని నిర్ణయించారు. మిగతా వారికి నష్టం కలుగుతుంది. మొత్తంగా కేవలం మూడో వంతు పేదలకు మాత్రమే ఈ పథకం వర్తిస్తున్నది. రెండు వంతుల పేదలను విస్మరిస్తున్నారు. ఇది సరైంది కాదు.క ఒక రేషన్ కార్డు కింద ఒక కుటుంబాన్ని మాత్రమే పరిగణలోకి తీసుకుంటున్నారు. ఒక రేషన్ కార్డులో పేర్లున్న వారు రెండు మూడు కుటుంబాలుగా కూడా విడిపోయి బతుకుతున్నారు. వారు ఒకే ఇంట్లో వేర్వేరు పోర్షన్లలో, వేర్వేరు అంతస్తుల్లో ఉంటున్నారు. కానీ ప్రభుత్వం వారందరినీ ఒకే కుటుంబంగా లెక్క కట్టి ఒక్కరికే పథకం వర్తింప చేస్తున్నది. ఇది కూడా సరైన పద్ధతి కాదు. ఎన్ని కుటుంబాలుంటే అన్ని కుటుంబాలకు ఈ పథకాన్ని వర్తింప చేయాలని కోరుతున్నాను. నిజమైన పేదలకు న్యాయం చేయడమే ప్రభుత్వ లక్ష్యమైతే, మొత్తం 90 లక్షల పేద కుటుంబాలకు లబ్ది కలిగేలా చేయాలి. అలా చేయని పక్షంలో ఈ పథకం కేవలం నామమాత్రంగానే మిగిలిపోతుంది. హామీల అమలుకు ప్రభుత్వమే తూట్లు పొడిచినట్లు అవుతుందనే విషయాన్ని మీ దృష్టికి తెస్తున్నాము. నిజంగా పేదలకు సాయం చేయాలనే చిత్తశుద్ధి మీకుంటే, వెంటనే పై మూడు విషయాల్లో తక్షణం ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాను.

## బిజెపిలో మల్కాజిగిరి సీటు చిచ్చు

### ఎందరో ఆశలను తుంచేశారని వ్యాఖ్యలు

### భవిష్యత్ కార్యాచరణ తెలియచేస్తానన్న మురళీధర్ రావు

హైదరాబాద్,మార్చి5: మల్కాజిగిరి లోక్‌సభ అభ్యర్థిగా మాజీమంత్రి ఈటెల రాజేందర్ ఎంపికలో బీజేపి అధిష్ఠానం అవలంబించిన తీరుపై పార్టీలో చిచ్చు రేగుతోంది. అలాగే పార్టీలో చేరిన వెంటనే ఎంపి సీట్లు కేటాయించడంపైనా అసంతృప్తి వెల్లడవుతోంది. ముఖ్యంగా మల్కాజిగిరి సీటుపై మురళీధర్‌రావు అనుచరులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఈటలకు టికెట్ కేటాయించినట్లు ప్రకటన వెలువడిన తర్వాత మురళీధర్‌రావు ఓ ట్వీట్ చేయడంతో కలకలం రేగింది. 'మల్కాజిగిరిలో నా కోసం పనిచేసిన వారికి ధన్యవాదాలు.. త్వరలోనే అనుచరులు, కార్యకర్తలను వ్యక్తిగతంగా కలుస్తా, ఆపై భవిష్యత్తు కార్యాచరణ ప్రకటిస్తా' అని ఆయన ట్వీట్ చేశారు. మల్కాజిగిరి టికెట్ కోసం బీజేపీ మధ్యప్రదేశ్ ఇన్‌చార్జి మురళీధర్‌రావు, జాతీయ కార్యవర్గ సభ్యుడు ఈటల రాజేందర్, ఢిల్లీ పబ్లిక్ స్కూల్ చైర్మన్ ఎం.కొమురయ్య, సీనియర్ నాయకులు చాడ సురేశ్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, తూళ్ల వీరేందర్‌గౌడ్, మల్లారెడ్డి, పన్నాల హరీష్ రెడ్డి, సామ రంగారెడ్డి ప్రయత్నాలు చేశారు. గత లోక్‌సభ ఎన్నికలో ఇక్కడి నుంచి మాజీ ఎమ్మెల్సీ ఎన్.రామచందర్‌రావు పోటీ చేశారు. ఈ సారి పోటీకి ఆయన ఆసక్తి చూపలేదు. మల్కాజిగిరి టికెట్ తనకే ఇస్తానని అధిష్టానం హామీ ఇవ్వడంతో మురళీధర్‌రావు నియోజకవర్గం లో అనేక కార్యక్రమాలు చేపడుతూ ప్రచారం చేసుకుంటున్నారు. ఓటర్ల ఎన్‌రోల్‌మెంట్ కోసం ప్రత్యేకంగా కార్యాలయం ఏర్పాటుచేశారు. చాయ్‌పే చర్చ కార్యక్రమాలతో అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో సమావేశాలు నిర్వహించారు. డిజిటల్ హిందూ కార్యక్రమాలను నిర్వహించారు. ఫిర్ ఏక్ బార్ మోదీ పేరుతో కార్నర్ మీటింగ్‌లు నిర్వహించారు. టికెట్ ఖరారు చేసే రోజు కూడా మూసాపేటలో అభిమానులు, అనుచరులతో సమావేశం నిర్వహించారు. పార్టీ సిద్ధాంతాల కోసం పనిచేస్తున్న వారికి టికెట్ ఇవ్వడం లేదంటూ సోషల్ మీడియాలో కార్యకర్తలు, అనుచరులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## రేవంత్ నుంచి మహేందర్ రెడ్డి దాకా అందరూ సన్నాసులే : కేటీఆర్



కరీంనగర్ : సీఎం రేవంత్ రెడ్డి నుంచి మొదలుపెడితే సిరిసిల్లలో ఉన్న మహేందర్ రెడ్డి వరకు అందరూ దగుల్బాజీలు, సన్నాసులు, చేతకాని వెధవలు అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ ధ్వజమెత్తారు. సిరిసిల్ల నియోజకవర్గంలోని ముస్తాబాద్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కరీంనగర్ పార్లమెంటరీ సమావేశంలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు.నియోజకవర్గంలో మంజూరైన రూ. 14 కోట్ల రోడ్డు రద్దు చేయడం కాదు.. నీకు దమ్ముంటే, చేతనైతే ప్రజల మనసు గెలుచుకోవాలి. దుబ్బాక నుంచి ముస్తాబాద్ వరకు తాను రెండు లేన్ల రోడ్డు మంజూరు చేశాను. నీకు చేతనైతే ఆ రోడ్డును నాలుగు లేన్ల రోడ్డుగా మార్చి ప్రజల మనసును గెలుచుకోవాలి. తన మీద కోపంతో సిరిసిల్ల నేతన్నల కొంప పుచ్చుకునే ప్రయత్నం చేస్తున్నారు. బతుకమ్మ చీరల ఆర్డర్లు రద్దు చేశారు. కేసీఆర్ మీద కోపంతో చిల్లర రాజకీయం కోసం కాళేశ్వరం వేస్ట్ అంటున్నారు. రైతులకు నీళ్లు ఇవ్వొద్దు.. కేసీఆర్‌ను బద్నాం చేయాలనే ఉద్దేశంతో దివాళా, దగుల్బాజీ రాజకీయం చేస్తోంది ఈ కాంగ్రెస్ ప్రభుత్వం. కేసులకు, జైళ్లకు భయపడేది లేదు.. ప్రజల పక్షాన పోరాడుతూనే ఉంటామని కేటీఆర్ తేల్చిచెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కాంగ్రెస్ గుండెల్లో రైళ్లు పరుగెత్తించాం. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత అన్ని పనులను రద్దు చేస్తుంది. బీఆర్ఎస్ ప్రభుత్వంలో రైతులు, నేతన్నలను ఆదుకున్నాం. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయాలి. రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీ చేయలేదు.. రైతుబంధు వేయలేదు. ఎల్ఆర్ఎస్‌పై రేపు రాష్ట్ర వ్యాప్తంగా ధర్నాలు చేయాలి. బీఆర్ఎస్ ఇచ్చిన ఉద్యోగాలపై కాంగ్రెస్ ప్రచారం చేసుకుంటోంది. డిసెంబర్ 9న అన్ని హామీలు నెరవేరుస్తామని రేవంత్ మాట తప్పారు. బీఆర్ఎస్ కేవలం 4 లక్షల ఓట్ల తేడాతోనే ఓడిపోయింది. కరీంనగర్‌కు బండి సంజయ్ చేసిందేమీ లేదు. మతం పేరుతో ఓట్లు అడగడం తప్ప సంజయ్ చేసిందేమీ లేదు. అయోధ్య పేరు మీద ఓట్లు దండుకోవాలని బీజేపీ చూస్తోంది. ఈ నెల 12వ తేదీన కరీంనగర్‌లో కదన భేరి బహిరంగ సభ నిర్వహిస్తాం అని కేటీఆర్ తెలిపారు.

## ఇదేనా రేవంత్ రెడ్డి ప్రజా పాలన.. ఎమ్మెల్సీ కవిత ఫైర్

కామారెడ్డి : ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని తిప్పారం గ్రామానికి చెందిన హర్యల వెంకట్ బోధన్ హాస్టల్‌లో జరిగిన చిన్న సంఘటనలో మృతి చెందడం చాలా బాధాకరమైన విషయమని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత పేర్కొన్నారు. హాస్టల్ వార్డెన్, వాచ్‌మెన్ లేకపోవడం వలన జరిగిన చిన్న సంఘటనలో ఒకరు చనిపోవడం ఎనిమిది మంది విద్యార్థులపై మర్డర్ కేసు నమోదైంది. మర్డర్ కేసు నమోదు కావడం వల్ల ఎనిమిది మంది విద్యార్థుల భవిష్యత్తు నాశనం చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం అని కవిత మండిపడ్డారు.ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లనే ఈ ఘటన జరిగింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసమర్థత, పట్టింపులేని చర్యల వల్లనే ఈ సంఘటన జరిగింది అని కవిత ధ్వజమెత్తారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేసీఆర్‌పై పడి ఏడ్చుడే తప్ప ఈ మూడు నెలల్లో ప్రజలకు చేసిందేమీ లేదు. తెలంగాణ ఉద్యమ సమయంలో విద్యార్థుల చావులు చూశామంటే, మళ్ళీ గత మూడు నెలల నుంచి చూస్తూనే ఉన్నామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఇప్పటి వరకు విద్యా శాఖకు మంత్రి లేకపోవడం మన దురదృష్టం. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా రివ్యూ నిర్వహించి పటిష్ట చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం. ఇదేనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలన అని కవిత నిలదీశారు.ఇప్పటికైనా గురుకుల పాఠశాలల్లో వాచ్‌మెన్ లేకపోతే ఒక పోలీస్ కానిస్టేబుల్‌ని నియమించాలని జిల్లా కలెక్టర్‌ను కోరామని కవిత తెలిపారు. మృతుని తల్లికి పెన్షన్, సోదరునికి ప్రభుత్వ ఉద్యోగం, రూ. 15 లక్షల నష్టపరిహారం, ఒక డబుల్ బెడ్ రూం ఇల్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆర్ఎస్ఎస్ భావజాలాలు ఇప్పుడు గుర్తుకు వస్తున్నాయి. బీఆర్ఎస్, బీజేపీలు ఒక్కటే అన్న రేవంత్ రెడ్డి నిన్నటి సభలో మోదీ పెద్దన్న అనడంతో రేవంత్ రెడ్డి నిజస్వరూపం బయటపడిందన్నారు. బీజేపీ కాంగ్రెస్ ముమ్మాటికీ ఒక్కటే.. ప్రాంతీయ పార్టీలు ఉండొద్దనేది ఇరు పార్టీల లక్ష్యం అని ఆమె పేర్కొన్నారు.ఆర్ఎస్ఎస్ మూలాలు ఉన్న రేవంత్ ప్రధాని మోదీని పెద్దన్న అనడంలో అతిశయోక్తి లేదు. కానీ తెలంగాణకు బడ్జెట్‌లో ఒక్క రూపాయి కేటాయించకపోవడంపై ఎందుకు ప్రశ్నించలేదు? రేవంత్ రెడ్డికి పబ్లిసిటీ మీద ఉన్న ధ్యాస ప్రజా సమస్యల మీద లేదు. కేసీఆర్‌ను మాటలు అనడానికి మాత్రమే రేవంత్ సీఎం అయినట్టు అన్నారు. పొలిటికల్ స్పీచ్‌లు తప్ప రేవంత్ రెడ్డి చేసిందేమీ లేదు. విద్యార్థుల వరుస ఆత్మహత్యలు జరుగుతున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. భువనగిరిలో ఆత్మహత్య చేసుకున్న కుటుంబాలు నిరసన తెలిపితే అరెస్ట్ చేస్తారా..? ఇదేనా కాంగ్రెస్ చెబుతున్న మార్పు. పిల్లలు చనిపోతున్న కూడా రాజకీయాలు చేస్తున్నారు అని కవిత మండిపడ్డారు.




# సినీ ప్రస్థానం



## ఆయన వార్ మార్చిలో.. ఎన్టీఆర్ వార్ ఏప్రిల్ లో..!



బాలీవుడ్ సూపర్ స్టార్ హృతిక్ రోషన్ మరియు యంగ్ టైగర్ ఎన్టీఆర్ కలిసి వార్ 2 సినిమాలో నటించబోతున్న విషయం తెల్సిందే. ఇప్పటికే అధికారికంగా ప్రకటన వచ్చింది. ఈ నెల నుంచే సినిమా షూటింగ్ ప్రారంభం కాబోతుంది. బ్రహ్మాస్త్ర దర్శకుడు అయాన్ ముఖర్జీ ఈ సినిమాను రూపొందించబోతున్నాడు. జాతీయ మీడియా కథనాల అనుసారం ఈనెల 7న జపాన్ లోని షావోలిన్ టెంపుల్ వద్ద హృతిక్ రోషన్ సన్నివేశాల చిత్రీకరణ జరుపబోతున్నారు. ఈనెలలోనే హృతిక్ రోషన్ వార్ మొదలు పెట్టబోతున్నాడు. అయితే ఎన్టీఆర్ వార్ ను మొదలు పెట్టడానికి నెల సమయం కావాల్సి ఉంది.విశ్వసనీయంగా అందుతున్న సమాచారం ప్రకారం వార్ 2 సినిమా షూటింగ్ లో ఎన్టీఆర్ ఏప్రిల్ రెండో వారం లో జాయిన్ అవ్వబోతున్నాడు. అప్పటి వరకు దేవర సినిమా షూటింగ్ లో ఎన్టీఆర్ పాల్గొంటాడు. ఎన్టీఆర్ వచ్చే వరకు హృతిక్ రోషన్ పై సోలో యాక్షన్ సన్నివేశాల చిత్రీకరణ చేయనున్నారు. ఎన్టీఆర్ కి ఆర్ఆర్ఆర్ సినిమా తర్వాత బాలీవుడ్ లో మంచి ఫాలోయింగ్ క్రియేట్ అయ్యింది. ఆ ఇమేజ్ ను మరింత పెంచే విధంగా వార్ 2 లో ఆయన పాత్ర ఉండబోతున్నట్లు సమాచారం అందుతోంది. అన్ని వర్గాల వారిని ఆకట్టుకునే విధంగా వార్ 2 ఉంటుందని అంటున్నారు. మొదటి సారి ఎన్టీఆర్ హిందీ సినిమా చేస్తున్న నేపథ్యంలో నందమూరి ఫ్యాన్స్ మరియు ప్రేక్షకులు చాలా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ముందు ముందు బాలీవుడ్ లో ఎన్టీఆర్ మరిన్ని సినిమాలు చేసే విధంగా వార్ 2 హిట్ అవ్వాలని అభిమానులు కోరుకుంటున్నారు.




## శ్రీలీలను వెంకీ కుడుముల పక్కన పె ఎట్టారా?

తెలుగు నటి శ్రీలీల గత సంవత్సరం అంతా తెలుగు సినిమాలతో చాలా బిజీగా ఉండేది. ఆమె తేదీలు దొరకటమే కష్టంగా వుంది అని పరిశ్రమలో ఒక టాక్ కూడా నడిచింది. నటుడు నితిన్ అయితే ఆమె ఎప్పుడు షూటింగ్ వస్తుంది, ఎన్ని గంటలు షూటింగ్ చేస్తుంది, ఆ కేటాయించిన గంటల్లో ఆమెతో ఎటువంటి సన్నివేశాలు చెయ్యాలి అనేదే మాకు పెద్ద ఛాలెంజ్ అని తన 'ఎక్స్ట్రా ఆర్డినరీ మ్యాన్' చిత్ర ప్రచార సభల్లో చెప్పారు కూడా. మరి అంత బిజీగా వున్న శ్రీలీలని దర్శకుడు వెంకీ కుడుములతో చెయ్యబోయే తదుపరి సినిమాలో కూడా



ఎందుకు తీసుకున్నారు అంటే దర్శకుడు వెంకీ ఆమే కావాలి అన్నారని, చెప్పారు నితిన్. గత సంవత్సరం శ్రీలీల చేసిన సినిమాలు వరసగా 'స్కంద', 'భగవంత్ కేసరి', 'ఆదికేశవ; 'ఎక్స్ట్రా ఆర్డినరీ మ్యాన్' అలాగే ఈ సినిమాలకి కొనసాగింపుగా ఈ సంవత్సరం సంక్రాంతికి 'గుంటూరు కారం' విడుదలైంది. రెండు రోజుల క్రితం నితిన్, వెంకీ కుడుముల సినిమా 'రాబిన్ హుడ్' సినిమా షూటింగ్ గురించి తాజా సమాచారం ఇస్తూ ఒక అధికారిక ప్రకటన వచ్చింది. ఏమైందో ఏమో కానీ అందులో శ్రీలీల పేరు లేకపోవటం ఆసక్తికరం. ఈ సినిమాలో మొదట రష్మిక మందన్న కథానాయిక అనుకున్నారు, కానీ ఆమె అప్పట్లో హిందీ సినిమాతో బిజీగా ఉండటం వలన ఆమెకి బదులు శ్రీలీలని తీసుకున్నారు. కానీ ఇప్పుడు పంపిన అధికారిక ప్రకటనలో తారాగణం అంటూ నితిన్, వెన్నెల కిశోర్, రాజేంద్ర ప్రసాద్ పేర్లు చెప్పారు కానీ శ్రీలీల పేరు అందులో లేదు. అంటే శ్రీలీల ఈ మూవీ నుండి తప్పుకున్నారా, లేక నితిన్ అప్పుడు అన్న మాటలకి దర్శకుడు వేరే కథానాయికని పెట్టుకోవాలని అనుకున్నారా అనే విషయం మీద పరిశ్రమలో చర్చ నడుస్తోంది. ఇదిలా ఉండగా నితిన్ కి మంచి విజయాన్ని 'భీష్మ' సినిమాతో అందించిన దర్శకుడు వెంకీ కుడుముల దర్శకత్వంలో చేస్తున్న'రాబిన్‌హుడ్' చిత్రంలో పూర్తిగా భిన్నమైన లుక్ లో నితిన్ అలరించనున్నారు అని ఆ అధికార ప్రకటనలో చెప్పారు. ఈ సినిమా మైత్రీ మూవీ మేకర్స్ నిర్మాతలు. ఇది ఒక వినోదాత్మక యాక్షన్ అడ్వెంచర్ అని ఇందులో నితిన్ దొంగగా నటిస్తున్నారని చెప్పారు. ఆ ప్రకటన ప్రకారం దర్శకుడు ఇప్పుడు ఇంటర్వెల్ యాక్షన్ ఎపిసోడ్ షూటింగ్ ప్రారంభించారు అని తెలిసింది. రామ్-లక్ష్మణ్ మాస్టర్స్ ఈ యూనిక్ యాక్షన్ బ్లాక్‌ని ఇంట్రస్టింగ్‌గా డిజైన్ చేస్తున్నట్టుగా తెలిసింది.

## మధుమేహ వ్యాధిగ్రస్తులు డ్రై ఫ్రూట్స్ తినవచ్చా?ఎలాంటివి తినవచ్చో తెలుసుకుని తినండి!



మధుమేహానికి ప్రధాన కారణం జీవనశైలి మరియు ఆహారపు అలవాట్లు. మధుమేహం అనేది రక్తంలో చక్కెర స్థాయిలు ఎక్కువగా ఉండే పరిస్థితి. నేడు చాలా మంది మధుమేహంతో బాధపడుతున్నారు. మధుమేహ వ్యాధిగ్రస్తులు ఆహారం విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలి. చక్కెర తక్కువగా మరియు గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉన్న ఆహారాన్ని ఎంచుకోండి. దీనితో పాటు ప్రతిరోజూ క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలి. సహజంగా ఎండిన పండ్లలో ఉన్న నీటి శాతం తాజా పండ్లలా కాకుండా తొలగించబడుతుంది. అయితే ఇవి చివరికి అధిక సాంద్రీకృత పోషకాల మూలంగా మారతాయి. కాబట్టి తాజా పండ్లు మరియు ఎండిన పండ్లు రెండూ ఆహారంలో ముఖ్యమైన పోషకాలను అందిస్తాయి. డ్రై ఫ్రూట్స్ ఆహారంలో తమ స్థానాన్ని కలిగి ఉన్నప్పటికీ, షుగర్ స్పైక్‌లను నివారించడానికి ఈ డ్రై ఫ్రూట్‌లను ఎలా కలపాలో అర్థం చేసుకోవడం కూడా చాలా ముఖ్యం. అదే మనం ఈ పోస్ట్‌లో చూడబోతున్నాం.. డ్రై ఫ్రూట్స్ షుగర్ లెవెల్స్‌ను ప్రభావితం చేస్తాయా? మధుమేహ వ్యాధిగ్రస్తులు ఏదైనా ఆహారాన్ని తిన్నప్పుడు, ఎండిన పండ్లతో సహా ఆహారంలో లభించే చక్కెరలు లేదా కార్బోహైడ్రేట్లు విచ్ఛిన్నమవుతాయి మరియు గ్లూకోజ్ అణువులుగా రక్తప్రవాహంలోకి విడుదలవుతాయి. ఈ అణువులు మీ శరీరానికి పోషకాలు మరియు శక్తిని అందించడంలో సహాయపడతాయి. డయాబెటిక్ కాని వ్యక్తి కార్బోహైడ్రేట్ భోజనం తిన్నప్పుడు, ప్యాంక్రియాస్ ఇన్సులిన్ అనే హార్మోన్‌ను విడుదల చేస్తుంది. ఇది రవాణా కోసం గ్లూకోజ్ నిల్వ మరియు ఉపయోగించడానికి సహాయపడుతుంది. అందుకే మధుమేహ వ్యాధిగ్రస్తులు తగినంత ఇన్సులిన్‌ను ఉత్పత్తి చేయలేరు లేదా ఉపయోగించలేరు. వారు రక్తంలో చక్కెరను నియంత్రించడానికి మందులు తీసుకోవాలి. అదే సమయంలో, రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రణలో ఉంచడానికి ఇన్సులిన్ యొక్క సరైన మోతాదు ఇవ్వడానికి కార్బోహైడ్రేట్ తీసుకోవడం జాగ్రత్తగా పర్యవేక్షించాలి. డ్రై ఫ్రూట్స్‌లో విటమిన్లు, మినరల్స్, ఫైబర్ మరియు యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నప్పటికీ, మధుమేహ వ్యాధిగ్రస్తులు తమ రక్తంలో గ్లూకోజ్ స్థాయిలపై శ్రద్ధ వహించాలి. ఫైబర్ అధికంగా ఉండే డ్రై ఫ్రూట్‌లను ఎంచుకోండి. ఫైబర్ నెమ్మదిగా జీర్ణక్రియకు సహాయపడుతుంది. ఇది రక్తంలో గ్లూకోజ్ స్థాయిలపై తక్కువ ప్రభావాన్ని చూపుతుంది. అలాంటి డ్రై ఫ్రూట్స్ ఏంటో, వాటి పోషక విలువలు ఏమిటో చూద్దాం. మధుమేహ వ్యాధిగ్రస్తులు డ్రై ఫ్రూట్స్ తినడం వల్ల కలిగే ప్రయోజనాలు మధుమేహ వ్యాధిగ్రస్తులు డ్రై ఫ్రూట్స్ తినడం ద్వారా వారి ఆహార నాణ్యతను మెరుగుపరుచుకోవచ్చు. 2021లో జర్నల్ ఆఫ్ ది అకాడమీ ఆఫ్ న్యూట్రిషన్ అండ్ డైటెటిక్స్‌లో ప్రచురించబడిన క్రాస్ సెక్షనల్ అధ్యయనంలో ఎండిన పండ్లను తినని వ్యక్తుల కంటే ఎండిన పండ్లను తినే వ్యక్తులు అధిక ఆహార నాణ్యత మరియు పోషకాలను తీసుకుంటారని కనుగొన్నారు. ఆహారం తీసుకోవడం మెరుగుపరచడానికి పొటాషియం కలిగి ఉన్న డ్రైఫ్రూట్స్ వంటి ఆహారాలపై దృష్టి పెట్టడం ముఖ్యం. ఆ రోజుల్లో ఎక్కువ క్యాలరీలు తీసుకునే స్థాయిని కలిగి ఉన్నందున దానికి డ్రై ఫ్రూట్స్ జోడించేటప్పుడు జాగ్రత్త వహించాలి. డయాబెటిక్ రోగులకు డ్రై ఫ్రూట్స్ ఎలా ఎంచుకోవాలి? జోడించిన చక్కెర మొత్తం కోసం ప్యాకెట్‌లోని పట్టికను తనిఖీ చేయండి. ఇందులో 0 ఉండాలి. ఇతర జోడించిన పదార్థాలను చూసిన తర్వాత పదార్థాలను రక్షించడానికి సంరక్షణకారుల కోసం కూడా తనిఖీ చేయండి. తాజాదనాన్ని కాపాడుకోవడానికి సుక్రోజ్, ఫ్రక్టోజ్ కార్న్ సిరప్ లేదా ప్రత్యామ్నాయ జోడించిన చక్కెర మూలం జోడించబడిందని నిర్ధారించుకోండి. మీకు అవసరమైన ప్రయోజనాలను పొందడానికి, పోషకాలు అధికంగా ఉండే పోషకమైన ఆహారాన్ని అనుసరించండి. చక్కెర తక్కువగా ఉండే డ్రై ఫ్రూట్స్ ఏమిటి? బాదం మధుమేహ వ్యాధిగ్రస్తులకు గింజల విషయానికి వస్తే, బాదంపప్పులు మొదటి స్థానంలో ఉన్నాయి. మధుమేహం ప్రారంభ దశలో ఉన్నవారికి మరియు అధిక రక్తంలో చక్కెర ఉన్నవారికి బాదం ఒక అద్భుతమైన చిరుతిండి. ఎందుకంటే ఇది రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గిస్తుంది మరియు గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. బాదంపప్పులో ఫైబర్, విటమిన్ ఇ, మెగ్నీషియం మరియు విటమిన్ బి12 కూడా పుష్కలంగా ఉన్నాయి. కాబట్టి మధుమేహ వ్యాధిగ్రస్తులకు ఇది ఆరోగ్యకరమైన చిరుతిండి. పిస్తాపప్పు పిస్తాలో గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉంటుంది. కాబట్టి మధుమేహ వ్యాధిగ్రస్తులు, ముఖ్యంగా టైప్-2 మధుమేహ వ్యాధిగ్రస్తులు పిస్తాలను స్నాక్స్‌గా తినవచ్చు. పిస్తాలో ఫైబర్ మరియు ఆరోగ్యకరమైన కొవ్వులు కూడా పుష్కలంగా ఉంటాయి. టైప్-2 మధుమేహ వ్యాధిగ్రస్తులు 4 వారాల పాటు పిస్తాపప్పులు తీసుకుంటే, చెడు కొలెస్ట్రాల్ స్థాయిలు గణనీయంగా తగ్గాయని మరియు మంచి కొలెస్ట్రాల్ స్థాయిలు పెరుగుతాయని ఒక అధ్యయనం కనుగొంది. కాబట్టి మధుమేహ వ్యాధిగ్రస్తులు రోజూ కొద్దిగా పిస్తా తినవచ్చు. అక్రోట్లను వాల్‌నట్స్‌లో ఒమేగా-3లు పుష్కలంగా ఉండే అద్భుతమైన గింజలు. ఈ వాల్‌నట్స్‌లో ప్రొటీన్‌తో పాటు పాలీఅన్‌శాచురేటెడ్ కొవ్వులు కూడా ఉంటాయి. వాల్‌నట్స్‌లోని బహుళఅసంతృప్త కొవ్వులు రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి మరియు తద్వారా ఆకలిని అణిచివేస్తాయి. కాబట్టి మధుమేహ వ్యాధిగ్రస్తులకు ఇది అద్భుతమైన చిరుతిండిని చేస్తుంది. జీడిపప్పు జీడిపప్పు అత్యంత ప్రాచుర్యం పొందిన గింజలలో ఒకటి. ఈ జీడిపప్పులో యాంటీ డయాబెటిక్ గుణాలు ఉన్నాయి. జీడిపప్పులో కొవ్వు పదార్థాలు ఎక్కువగా ఉన్నప్పటికీ మధుమేహ వ్యాధిగ్రస్తులకు మేలు చేసే మంచి కొవ్వులు. రోజూ జీడిపప్పును కొద్ది మొత్తంలో తీసుకోవడం వల్ల శరీరంలో చెడు కొలెస్ట్రాల్ స్థాయిలు తగ్గుతాయి, మంచి కొలెస్ట్రాల్ స్థాయిలు పెరుగుతాయి మరియు గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. ప్రధానంగా జీడిపప్పు రక్తంలో చక్కెర స్థాయిని తగ్గించడంలో సహాయపడుతుంది. వేరుశెనగ వేరుశెనగ ఒక చవకైన గింజ. ఈ వేరుశెనగలో ప్రోటీన్లు, కొవ్వులు మరియు ఫైబర్ గ్లైసెమిక్ సూచికను కలిగి ఉంటాయి, అద్భుతమైన చిరుతిండి. గమనిక: గింజలు ప్రయోజనకరమైన పోషకాలతో నిండిన ఆరోగ్య ఆహార పదార్థం అయినప్పటికీ, గుండె జబ్బులు, కొలెస్ట్రాల్ సమస్యలు మరియు అధిక రక్తపోటు ఉన్నవారు తమ రోజువారీ ఆహారంలో గింజలను చేర్చుకునే ముందు వైద్యుడిని సంప్రదించాలి. అలా కాకుండా, ఏదైనా ఆరోగ్యకరమైన ఆహారాన్ని మితంగా తీసుకుంటే మాత్రమే ప్రయోజనకరంగా ఉంటుంది.

## ముందస్తు ఏమీ లేదు.. అన్నీ అప్పుడే!



ప్రభాస్ హీరోగా దీపికా పదుకునే హీరోయిన్ గా నాగ్ అశ్విన్ దర్శకత్వంలో రూపొందుతున్న భారీ ప్రతిష్టాత్మక సినిమా కల్కి 2898 ఏడీ షూటింగ్ పూర్తి అయ్యిందని, ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ జరుగుతున్నట్లుగా సమాచారం అందుతోంది. సినిమా విడుదల తేదీ సమీపిస్తున్న నేపథ్యంలో ప్రమోషన్ కార్యక్రమాలు షురూ చేయనున్నారట. ప్రమోషన్ కార్యక్రమాల్లో భాగంగా సినిమా నుంచి టీజర్ లేదా ఆసక్తికర గ్లిమ్స్ ను మహా శివ రాత్రి సందర్భంగా విడుదల చేయబోతున్నట్లు నిన్న మొన్నటి వరకు ప్రచారం జరిగింది. సోషల్ మీడియాలో ఈ విషయమై పెద్ద ఎత్తున జరుగుతున్న ప్రచారంకు టీం మెంబర్స్ నుంచి అనధికారికంగా ఎలాంటి అప్‌డేట్ లేదు అంటూ క్లారిటీ వచ్చింది. విడుదలకు ఇంకా సమయం ఉంది.. పైగా ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ తో టీం మొత్తం చాలా బిజీగా ఉంది. ఇలాంటి సమయంలో మహా శివ రాత్రి స్పెషల్ వీడియోను విడుదల చేయడం సాధ్యం కాదని, విడుదలకు నెల ముందు నుంచి అన్ని ఒకదాని తర్వాత ఒకటి అన్నట్లుగా టీజర్, గ్లిమ్స్, ట్రైలర్ విడుదల ఉంటుందని వారు చెబుతున్నారు. ఈ వార్త ప్రభాస్ అభిమానులకు కాస్త నిరుత్సాహం కలిగించింది. కానీ కచ్చితంగా వారందరికి అద్భుతమైన విజువల్ వండర్ ముందు ఉందని చిత్ర యూనిట్ సభ్యులు చాలా నమ్మకంగా చెబుతున్నారు. ఆకట్టుకునే కథ మరియు కథనంతో కల్కి సినిమా రూపొందుతున్న విషయం తెల్సిందే.

## టీ౨౦ల్లో చెత్త రికార్డు.. చెన్నైని కలవరపరుస్తున్న యువ పేసర్ ఫామ్

శ్రీలంక యువ పేసర్ మథీష పథిరన పొట్టి క్రికెట్‌లో చెత్త రికార్డు మూటగట్టుకున్నాడు. ఒకే మ్యాచ్‌లో అత్యధిక ఎక్స్‌ట్రాలు ఇచ్చిన బౌలర్‌గా రికార్డు సాధించాడు. బంగ్లాదేశ్‌తో జరిగిన తొలి టీ20లో పథిరన 12 ఎక్స్‌ట్రాలు ఇచ్చాడు. అందులో 9 వైడ్స్, 3 నో బాల్స్ ఉన్నాయి. అతడు అదనంగా 12 పరుగులు సమర్పించాడు. నాలుగు ఓవర్లలోనే ఒక వికెట్ తీసి 56 పరుగులు ఇచ్చాడు.ఐపీఎల్ 17వ సీజన్ ముందు ఈ యంగ్‌స్టర్ లయ తప్పడంతో చెన్నై సూపర్ కింగ్స్ శిబిరం ఆందోళన చెందుతోంది. నిరుడు ఐపీఎల్‌లో పథిరణ అద్భుతంగా రాణించాడు. 12 మ్యాచుల్లో 19 వికెట్లు కూల్చాడు. యార్కర్ స్పెషలిస్ట్ అయిన అతడు ఢిల్లీ క్యాపిటల్స్‌పై 3/15తో అత్యుత్తమ గణాంకాలు నమోదు చేశాడు. సంచలన బౌలింగ్ ప్రదర్శనతో ఆకట్టుకున్న అతడు సీఎస్కే తరఫున అత్యధిక వికెట్ల వీరుడిగా నిలిచాడు.ఐదు ఏండ్లగా చెక్కు చెదరని రికార్డు బద్దలు కొట్టాడు. అఫ్గనిస్థాన్‌తో బుధవారం జరిగిన ఆఖరి టీ20లో పథిరన రెండు వికెట్లు తీసి.. ఒక టీ20 ద్వైపాక్షిక సిరీస్‌లో అత్యధిక వికెట్లు పడగొట్టిన లంక బౌలర్‌గా అవతరించాడు. దాంతో, యార్కర్ కింగ్ లసిత్ మలింగ పేరిట ఉన్న రికార్డు తుడిచిపెట్టుకుపోయింది.అఫ్గనిస్థాన్‌తో జరిగిన మూడు మ్యాచుల పొట్టి సిరీస్‌లో పథిరన 8 వికెట్లు పడగొట్టాడు. దాంతో, మలింగ రెండో స్థానానికి పడిపోయాడు. 2019లో న్యూజిలాండ్‌తో జరిగిన మూడు టీ20ల సిరీస్‌లో మలింగ 7 వికెట్లు తీశాడు. అయితే.. 2002లో దుష్మంత చమీర కూడా ఆస్ట్రేలియాపై 7 వికెట్లు పడగొట్టి ఆ రికార్డును సమం చేశాడు.



## 'మసాలా చాయ్'పై మనసుపడ్డ హిట్టర్.. రోజుకు అన్ని కప్పులా..?

భారతీయ వంటకాల రుచికి ఫిదా అవ్వని విదేశీయులు ఉండరు. ఇక్కడి బిర్యానీ, చాయ్.. ఏదైనా సరే లొట్టలేసుకుంటూ లాగించేస్తారు. ఇక క్రికెటర్లు అయితే ఇండియన్ ఫుడ్‌ను మరీ ఇష్టంగా తింటారు. భారతీయ టీ రుచికి ఫిదా అయిన వాళ్ల జాబితాలో రాయల్ చాలెంజర్స్ ఆల్‌రౌండర్ ఎలీసే పెర్రీ కూడా చేరింది. చిన్నస్వామి స్టేడియంలో 'గ్లాస్ బ్రేకింగ్' ఇన్నింగ్స్ ఆడిన పెర్రీకి ఇష్టమైన భారతీయ పానీయం ఎంటో తెలుసా..? మసాలా చాయ్అవును.. ఈ స్టార్ ఆల్‌రౌండర్ మసాలా టీపై మనసు పడింది. ఈ విషయాన్ని ఆర్సీబీ కెప్టెన్ స్మృతి మంధాన వెల్లడించింది. యూపీ వారియర్స్‌పై 23 పరుగుల విజయంలో అనంతరం మంధాన, పెర్రీతో ముచ్చటించింది. ఆ సందర్భంగా పెర్రీ.. మసాలా చాయ్ తాగడానికి మంచి టైమ్ ఏది? అని మంధానను అడిగింది.'మీ సమయంలో కాదు. నువ్వు 12 కప్పుల మసాలా చాయ్ తాగుతున్నావనుకుంటా. భారతీయుల విషయానికొస్తే ఉదయం 9:30 గంటలకు ఓసారి, సాయంత్రం 4 గంటలకు ఓసారి మసాలా టీ తాగుతారు. రోజుకు రెండు కప్పులు సరిపోతుంది. కానీ, నువ్వేమో 12 కప్పులు స్వాహా చేస్తున్నావ్. ఇకపై అన్ని కప్పుల మసాలా టీ తాగకు ప్లీజ్' అని మంధాన బదులిచ్చింది.

## శివారెడ్డి గూడ మారుతి నగర్ యొక్క కమాన్ (ముఖాద్వారం) పనులకు శంకుస్థాపన చామకూర మల్లారెడ్డి..



శ్రీ ప్రస్తానం మేడ్చల్ జిల్లా ప్రతినిధి : ఘట్కేసర్ మున్సిపాలిటీ పరిధిలోని శివారెడ్డి గూడ మారుతి నగర్ యొక్క కమాన్ (ముఖాద్వారం) పనులకు శంకుస్థాపన చేయడం జరిగింది.అలాగే ఎన్ఎఫ్ సి నగర్ లోని ప్రేమ హస్తం ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన మహిళా దినోత్సవ వేడుకల్లో హాజరై ఫౌండేషన్ ఆధ్వర్యంలో కుట్టు, బ్యూటిషియాన్ కోర్స్ లలో శిక్షణ పొందిన మహిళాలకు సర్టిఫికెట్ లను అందజేయడం జరిగింది.

## ఆధార్ నమూనా కార్యాచరణ......



మెదక్ శ్రీ ప్రస్థానం ప్రతి :-మెదక్‌జిల్లా లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలకు ఆధార్ కార్డు తప్పనిసరి చేశారు. విద్యార్థులకు అందే ప్రయోజనాల కోసం ఈ వివరాలను సేకరిస్తున్నారు. ప్రసుత్తం చదువుతున్న వారిలో చాలా మంది తమ వివరాలను అందజేయలేదు. దీంతో వారు నష్టపోతున్నారు. దీనిని గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం ఏజెన్సీ ద్వారా ఆధార్ కార్డు, నవీకరణ వంటివి చేపడుతోంది. ఇందుకోసం జిల్లాలో ఎంఆర్‌సీ కంప్యూటర్ ఆపరేటర్లు, ఎంఐఎస్ సమన్వయకర్తలకు ఒక రోజు శిక్షణ ఇచ్చారు. ప్రతి వ్యక్తికి ఆధార్ ఉండాల్సిందేనని కేంద్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిన సంగతి విధితమే. ప్రభుత్వ పథకాలకు, ఇతర వాటికి అవసరం కావడంతో ప్రతి ఒక్కరు కార్డు పొందుతున్నారు. పలువురు చాలాఏళ్ల కిందట వివరాలు నమోదు చేయడంతో, వారివి నవీకరణ చేపడుతున్నారు. ఇందుకోసం జిల్లా వ్యాప్తంగా మండల కేంద్రాలు, పట్టణాల్లో కేంద్రాలను ఏర్పాటు చేశారు. వీటి వద్ద రద్దీ ఉండడంతో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న వారి వివరాల నమోదుకు ఓ ఏజెన్సీకి అప్పగించారు.ప్రతి విద్యార్థికి పిన్ నంబరుఇప్పటికే ఆయా పాఠశాలల్లో విద్యార్థుల వివరాలను ఏజెన్సీ నిర్వాహకులు పొందుపర్చారు. ఇంకా కొందరు మిగిలిపోయి ఉండడంతో ప్రత్యేక కార్యాచరణ చేపట్టారు. ఇందులో భాగంగానే కేంద్ర ప్రభుత్వం ప్రతి విద్యార్థికి పిన్ నంబరు ఇవ్వనుంది. అందువల్లే అందరికి ఆధార్ ఉండేలా చర్యలు తీసుకుంటున్నారు. మండల వనరుల కేంద్రంలో (ఎంఆర్‌సీ) 2019లో కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ప్రస్తుతం సాఫ్ట్‌వేర్‌లో మార్పులు రావడంతో కేంద్రాలకు ఇచ్చిన యంత్రాలను నవీకరిస్తున్నారు. జిల్లాలో ఇది వరకు 15 మండలాలకు ఈ యంత్రాలను అందజేయగా, ఇటీవల మెదక్‌లోని కస్తూర్బా పాఠశాలలో యంత్రాలను నవీకరణ చేశారు. జిల్లాలో ప్రస్తుతం ఒకటో తరగతి నుంచి పదో తరగతి వరకు 1.35 లక్షల మంది విద్యార్థులు ఉన్నారు. వీరిలో ఇంకా 4,821 మంది విద్యార్థులకు సంబంధించిన ఆధార్ వివరాలు లేవు. దీంతో ప్రతి ఒక విద్యార్థికి ఆధార్ తప్పనిసరి కావడంతో వివరాలు లేని వారిని గుర్తించి, త్వరితగతిన నమోదు చేసేందుకు విద్యాశాఖ అధికారులు చర్యలు చేపడుతున్నారు. మండల వనరుల కేంద్రం పరిధిలో ఉన్న పాఠశాలల విద్యార్థుల వివరాలను నవీకరణ చేయనున్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు సమీపంలో ఉన్న ఎంఆర్‌సీ కేంద్రానికి వెళితే వివరాలను సాఫ్ట్‌వేర్‌లో పొందుపరుస్తారు. త్వరితగతిన అందరి వివరాల నమోదు చేసేలా చర్యలు తీసుకోనున్నారు.

## నేరేడ్ మెట్ రైల్వే స్టేషన్ లో స్థానిక మల్కాజ్గిరి కార్పొరేటర్ శ్రవణ్ ఘన స్వాగతం పలికారు..

శ్రీ ప్రస్థానం మల్కాజ్గిరి జిల్లా ప్రతినిధి : ఎం.ఎం.టీ.ఎస్ ఫేస్ 2 లో భాగంగా ఘట్కేసర్ నుండి బయలు చేరిన మొదటి రైలుకు నేరేడ్ మెట్ రైల్వే స్టేషన్ లో స్థానిక మల్కాజ్గిరి కార్పొరేటర్ శ్రవణ్ ఘన స్వాగతం పలుకడం జరిగింది.రైలు రాగానే పూలు చల్లిభరత్ మాత కి జై, నరేంద్ర మోడీ నాయకత్వం వర్ధిలాలి, కిషన్ రెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు ఇవ్వడం జరిగింది.గత రాష్ట్ర ప్రభుత్వం సహకరించకున్నా, కిషన్ రెడ్డి చొరవ తోనే కేంద్రం ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వ వాటా ను చెల్లించి పనులు పూర్తి చేసిందని మల్కాజ్గిరి కార్పొరేటర్ శ్రవణ్ అన్నారు.అయితే, రైల్వే సికింద్రాబాద్ డివిజన్ అధికారులు ప్రోటోకాల్ పాటించడం లో, స్థానికంగా ఏర్పాట్లు చెయ్యడం లో విఫలం అయ్యారని, దీన్ని రైల్వే ఉన్నంతధికారులకు ఫిర్యాదు చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమం లో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బాలింగం, డివిజన్ ప్రెసిడెంట్ ఓం ప్రకాష్, వైస్ ప్రెసిడెంట్ లు నందు యాదవ్, మురళి గౌడ్, సంతోష్, రవి, ప్రభు గుప్తా, కృష్ణ మూర్తి, అంజన్న, సుకేష్, శ్రీకాంత్, సుశీల, జయమ్మ తదితరులు పాల్గొన్నారు.



# మెదక్ జిల్లాలో రైతు వేదికలను పట్టించుకునే వారే కరువు మరియు వాటి పరిస్థితి అధ్వానం

మెదక్ శ్రీ ప్రస్థానం ప్రతినిధి:-మెదక్ జిల్లాలో రైతు వేదికలను ప్రభుత్వం ఇచ్చిన రైతు వేదిక రైతులకు ఉపయోగకరంగా ఉందా లేదా వాస్తవాల్లోకి వెళితే ఉండాల్సినవి అసలు లేనివి అధికారులు రైతు వేదికలపై ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారురైతు వేదికను రైతులకు ఉపయోగకరంగా ఉండే విధంగా ఉపయోగించాలి కానీ అధికారుల నిర్లక్ష్యం వల్ల రైతు వేదిక కు తాళాలు వేసి ఉంటున్నాయివాస్తవాల్లోకి వెళితేరైతు వేదికను మొదలు ప్రారంభించిందితెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించిన రైతు వేదిక తొలి భవనాన్ని జనగామ జిల్లా కొడకండ్లలో 31 అక్టోబర్ 2020న ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ప్రారంభించాడు. ఈ కార్యక్రమంలో మంత్రులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, ఎర్రబెల్లి దయాకర్ రావు, సత్యవతి రాథోడ్, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు పల్లా రాజేశ్వర్ రెడ్డి, ప్రభుత్వ సీఎస్ సోమేష్ కుమార్, ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు తదితరులు పాల్గొన్నారు.ముఖ్య ఉద్దేశంరైతు వేదిక రైతులంతా ఒకే చోట చేరి వ్యవసాయం, సాగు చేసే పంటల గురించి చర్చించుకోవడం కోసం తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా రైతు వేదికలను తెలంగాణ ప్రభుత్వం నిర్మించింది. ప్రతి 5 వేల ఎకరాలకు ఒక క్లస్టర్‌ను ఏర్పాటుచేసి ఒక్కో క్లస్టర్‌కు ఒక రైతు వేదికను ఒక్కో వేదిక నిర్మాణం కోసం ప్రభుత్వం



రూ.22 లక్షలతో నిర్మించి అందుబాటులోకి తెచ్చారుమారుతున్న పరిస్థితులకు అనుగుణంగా వ్యవసాయరంగంలో మార్పులు తీసుకొచ్చేందుకుగాను నిష్ణాతులైన శాస్త్రవేత్తలతో రైతు వేదికలలో ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ శిక్షణకు వచ్చే రైతులకు టీ, టిఫిన్లను సైతం అందించాలితెలంగాణలో ఉన్న రైతాంగాన్ని సంఘటితం చేసేందుకు ఉపాధిహామీ నిధులతో పాటు వ్యవసాయశాఖ నిధులు కలిపి రాష్ట్ర వ్యాప్తంగా రూ.573 కోట్లతో 2,604 రైతు వేదికలను నిర్మించారు. ఈ రైతు వేదిక ద్వారా సమావేశాలు, చర్చలు నిర్వహించడంతో పాటు గోడౌన్ గానూ ఈ వేదికలను ఉపయోగిస్తున్నారు. ప్రతి ఐదు వేల ఎకరాల సాగు విస్తీర్ణాని వ్యవసాయ క్లస్టర్‌గా విభజించి వ్యవసాయ విస్తరణాధికారు (ఏఈఓ) లను నియమించి, రాష్ట్ర వ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా 2604 క్లస్టర్లను ప్రభుత్వం ఏర్పాటుచేసింది.ప్రతి రైతు వేదికలో ఏఈఓ, రైతువేదిక కో?ఆర్డినేటర్లకు ఒకటి చొప్పున చాంబర్, 200మంది రైతులు కూర్చునేందుకు వీలుగా సమావేశ మందిరం, రిసెప్షన్, రెండు మరుగుదొడ్లు నిర్మించారు. ఒక్కోవేదిక కోసం కనీసం అర ఎకరం, భూమి లభ్యత ఉన్న చోట ఎకరం ప్రభుత్వం కేటాయించింది. రైతు వేదిక నిర్మాణ బాధ్యతలను పంచాయతీరాజ్ శాఖ అధికారులకు ప్రభుత్వం అప్పగించింది.రైతు వేదికల్లో శిక్షణ ద్వారా రైతులను మరింత సుశిక్షితులను చేసేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించింది. రైతు వేదికల నిర్వహణ, వాటి ద్వారా కర్షకులకు అందుతున్న సేవలపై ప్రత్యేక దృష్టి సారించిన ప్రభుత్వం, ఒక్కో రైతు వేదిక నిర్వహణకు 2022 ఏప్రిల్ నెల నుండి నెలకు 9 వేల రూపాయల చొప్పున అందజేసేందుకు నిర్ణయించింది. ఈ నిధులతో రైతు వేదికల కరెంట్ బిల్లు, మౌలిక వసతుల కల్పన, మురుగుదొడ్ల నిర్వహణ, తాగునీటి సౌకర్యాలు కల్పించనున్నారు. గతంలోనే ఈ రైతు వేదికల నిర్వహణ కోసం ప్రతినెలా 3 వేల రూపాయలను ఇవ్వడంతోపాటు రైతుల సమావేశాల నిమిత్తం కుర్చీలు, టేబుళ్లను అందజేసింది.నిధుల వినియోగం ఇలా..రైతు వేదికల నిర్వహణకు మంజూరయ్యే నిధులను ఏ విధంగా వాడుకోవాలో ప్రభుత్వం మార్గదర్శకాలను విడుదల చేసింది. ఒక రైతు వేదికకు నెలకు మంజూరయ్యే రూ.9వేలలో విద్యుత్ బిల్లులకు రూ.వెయ్యి, తాగునీటికి రూ.500, స్వీపర్‌కు రూ.3వేలు, స్టేషనరీ, జిరాక్స్ తదితరాలకు రూ.వెయ్యి, రెండు శిక్షణలకు రూ.2500, చిన్న చిన్న రిపేర్లు, శానిటరీ, ఫర్నిచర్, వ్యవసాయ సంబంధ పత్రికల కొనుగోలు తదితర ఖర్చులకు రూ.వెయ్యి వినియోగించుకోవాలి.మెదక్ జిల్లా వ్యాప్తంగా డేభై ఆరు రైతు వేదికలు ఉన్నాయి మెదక్ జిల్లా వ్యాప్తంగా ఉన్న రైతు వేదికల నిర్వహణ ఖర్చులు శూన్యం. కొన్నిచోట్ల రైతు వేదికల వద్ద నీటి వసతి లేక రైతులు ఇబ్బంది పడుతున్నారు ఇంకొక చోట అన్నీ ఉన్న బాత్రూంలు లేక ఇబ్బంది పడుతున్నారు మరియు నీటి సదుపాయం లేక రైతు వేదికలో ఉండే క్లస్టర్ కూడా ఇబ్బంది పడుతున్నారు. నాణ్యత లేని బాత్రూమ్స్ మరియు టైల్స్, మెదక్ జిల్లాలో కొన్నిచోట్ల రైతు వేదికల వద్ద మందుబాబులకు అడ్డగా మారింది. పట్టించుకునే నాధుడే లేడు ఇకనైనా అధికారులు స్పందించి రైతు వేదిక నిర్వహణ ఖర్చును యధావిధిగా కొనసాగించాలి రైతుల కోసం ఏర్పాటు చేసిన రైతు వేదికను రైతులు తప్పకుండా సద్వినియోగ పరచుకోవాలి.

# భూ...ఘర్షణతో ఒకరు మృతి.....



మెదక్ శ్రీ ప్రస్థానం ప్రతినిధి:- మెదక్ జిల్లా పాపన్నపేట మండలంలోని కుర్తివాడ గ్రామంలో భూ తగాదాలతో ఘర్షణ మొదలైంది. పాపన్నపేట మండల పరిధిలోని కుర్తివాడ గ్రామంలో ఓ వ్యక్తి మరణించిన ఘటన సోమవారం రాత్రి సమయంలో చోటుచేసుకుంది స్థానిక పాపన్నపేట ఎస్సై నరేష్ వారితో కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం. గుర్తువాడ గ్రామానికి చెందిన మొట్ట సావిత్రి, మొట్టు కిష్టమ్మ, మొట్టు మోహన్, అల్లాదుర్గం నర్సింలు, అల్లాదుర్గం దత్తు ,కలిసి సోమవారం సాయంత్రం ఇంట్లో ఉన్న తన సోదరుడు మట్ట లక్ష్మయ్య (36) ను ఇంటి ముందర ఉన్న వాకిట్లో బండరాళ్లతో కొట్టి తీవ్రంగా గాయపరిచారు.తీవ్ర గాయాలైన లక్ష్మయ్యను స్థానికులు 108 లో మెదక్ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లగా అక్కడి నుండి మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ లో గాంధీ ఆసుపత్రికి తరలించగా ఆస్పత్రిలో చికిత్స పొందుతూ సోమవారం రాత్రి చనిపోయాడు. ఈ ఘర్షణలో తన తండ్రి రాములు (60) చిన్న నాన్న యాదగిరి (28) వారికి కూడా గాయాలయ్యాయి. ఈ గొడవలకు కారణం భూ తగాదాలేనని పోలీసులు తెలిపారు ఈ సంఘటనా స్థలాన్ని రూరల్ సీఐ కేశవులు స్థానిక ఎస్సై నగేష్ క్లూస్ టీం వచ్చి ఆధారాలు సేకరించారు కేసు నమోదు చేసుకొని విచారణ చేపడతామని నిందితులను అదుపులోకి తీసుకొని పూర్తి వివరాలు తెలియజేస్తామని ఎస్ఐ నరేష్ వివరించారు.

## డైట్ కాలేజీ అడ్మినిస్ట్రేషన్ బ్లాక్ ను ప్రారంభించిన బీసీ వెల్ఫేర్ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్..



శ్రీ ప్రస్థానం మేడ్చల్ జిల్లా ప్రతినిధి : సికింద్రాబాద్ కంటోన్మెంట్ బొల్లారంలో డైట్ కాలేజీ అడ్మినిస్ట్రేషన్ బ్లాక్ ను ప్రారంభించిన బీసీ వెల్ఫేర్ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ .కార్యక్రమంలో పాల్గొన్న హైదరాబాద్ కలెక్టర్ అనుదిప్ దురషెట్టి ,రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, డీఈవో , ఇతర అధికారులు మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.డైట్ కాలేజీ అకాడమిక్ బ్లాక్ 4 కోట్ల రూపాయల తో నిర్మించుకున్న..దేశపౌరులను ,విద్యార్థులను తీర్చిదిద్దే ఉపాధ్యాయుల కేంద్రం.ఇది టీచర్ల శిక్షణ నిర్వహణ కేంద్రం..డైట్ కాలేజీ లో బీఈడీ శిక్షణ కూడా ఇచ్చే విధంగా ముందుకు పోతాం.డైట్ కాలేజీ వేరే ప్రాంతం నుండి ఇక్కడి రావడం వల్ల నేషనల్ కౌన్సిల్ లో రికగ్నేషన్ కోల్పోయింది.కాలేజీ రికగ్నేషన్ కోల్పోవడం పై కాలేజీ ప్రిన్సిపల్ పై మంత్రి పొన్నం ప్రభాకర్ ఆగ్రహం.రికగ్నేషన్ కోల్పోవడం పై తమ దృష్టికి ఎందుకు తీసుకురాలేదు ప్రశ్నించిన మంత్రి పొన్నం.వెంటనే అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారం కి చొరవ తీసుకుంటానని హామీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు అధికారులతో సమావేశాన్ని ఏర్పాటు చేసి ముందుకు వెళ్తాం..డ్రైనేజీ సమస్య వెంటనే పరిష్కరించాలని కంటోన్మెంట్ వైస్ చైర్మన్ రామ కృష్ణ ఆదేశించారు ఎలాంటి సమస్యలు ఉన్న ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలి.త్వరలో హైదరాబాద్ నగరం లో వేసవి కాలంలో ఎక్కడ ఇబ్బందులు రాకుండా అధికారులతో త్వరలో ఒక సమావేశం ఏర్పాటు చేస్తాం.వర్ష కాలంలో ఎక్కడ ఇబ్బందులు రాకుండా ,ట్రాఫిక్ సమస్య హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ కి ఇబ్బందులు రాకుండా కార్యాచరణ ఏర్పాటు చేస్తాం అన్నారు.

## స్పెషల్ డ్రైవ్ లో భాగంగా వాహనాల తనిఖీ, ఎస్సై హరిప్రసాద్ రెడ్డి

### -- ప్రతి వాహనదారుడు బాధ్యతతో డ్రైవింగ్ చేయాలి

పీపుల్స్ మోటివేషన్ న్యూస్:పెబ్బేరు,05-మార్చి పెబ్బేరు టౌను,దగ్గర్లో, బెంగళూరు హైదరాబాద్ బైపాస్, వెహికిల్స్ తనిఖీ,చేసిన ఎస్ఐ హరి ప్రసాద్ రెడ్డి , మంగళవారం ఉదయం 9:30, 10 మధ్య సమయంలో పోలీసులతో కలిసి ఎలిమెంటు, డ్రైవింగ్ లైసెన్స్,లేని వాళ్ళు చెక్ చేయడం జరిగింది.ఎస్సై మాట్లాడుతూ, (స్పెషల్ డ్రైవ్) లో భాగంగా ఈ చలాన్ లను విధించడం, పెండింగ్లో ఉన్న(ఈ చలాన్) లో రెండు బైకులను సీజ్ చేయడం జరిగింది. అదేవిధంగా త్రిబుల్ డ్రైవింగ్, వేగంగా ,మద్యం,సేవించి, నడపరాదు,వాహనదారులు అన్ని ఎవిడెన్స్,ఉంచుకొని జాగ్రత్తగా వాహనాలు నడపవలెనని తెలిపారు



## విద్యా శాఖపై సమీక్ష సమావేశం నిర్వహించిన గౌరవ శాసనసభ్యులు శ్రీ డా. పట్లోళ్ల సంజీవ రెడ్డి గారు నారాయణఖేడ్

శ్రీ ప్రసన్న ప్రతినిధి :-నారాయణఖేడ్ శాసనసభ్యుల వారి క్యాంప్ కార్యాలయంలో జిల్లా విద్యాధికారి, వివిధ మండలాల విద్యాధికారులతో నియోజకవర్గ విద్యావ్యవస్థ పై సమీక్ష సమావేశం నిర్వహించిన గౌరవ శాసనసభ్యులు శ్రీ డా. పట్లోళ్ల సంజీవరెడ్డి గారు. ఈ సమావేశంలో నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో గల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎక్కడైనా పాఠశాలల్లో మౌలిక వసతులు అవసరం ఉన్నాయో అక్కడ మౌలిక వసతులు కల్పిస్తామని, విద్యార్థులు డ్రాపౌట్ కాకుండా ఉపాధ్యాయులు కృషి చేయాలని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించి అధిక మార్కులు సాధించే విదంగా తీర్చిదిద్దాలని తెలిపారు. అలాగే సమయపాలన పాటించని ఉపాధ్యాయులపై, పాఠశాలలకు దుమ్మా కొట్టి రియల్ ఎస్టేట్ బిజినెస్ చేస్తున్న ఊపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలని తెలిపారు. పాఠశాలలో స్వీపర్లు లేకపోవడంతో శానిటేషన్ కు ఇబ్బంది అవుతున్నదని శాసనసభ్యుల వారి దృష్టికి రాగా ఇట్టి సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని, అలాగే ప్రతీ మండలానికి రెగ్యులర్ ఎంఇఓ లు ఉందేవిధంగా, మరియు 317 జి.ఓ పై ప్రభుత్వం కమిటీ వేసిందని, ఇందులో ఎవరైనా భార్యాభర్తలు ఉంటే స్పోస్ కోటలో బదిలీ గురించి విద్యాశాఖ మంత్రి మరియు ప్రిన్సిపల్ సెక్రటరీ గారి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని తెలిపారు.

## డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ అక్రమ కట్టడాలను అడ్డుకునేది ఎవరు?








శ్రీ ప్రస్థానం మేడ్చల్ జిల్లా ప్రతినిధి : జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో. అక్రమ కట్టడాలకు చెక్ పెడుతున్న ఆర్ ఐ శ్రీ లక్ష్మి.ప్రభుత్వ భూములలో కొందరు బడా బాబులు వెంచర్లు చేసి పేద ప్రజలకు అంటగడుతూ కోట్లు దండుకొని, అమాయక ప్రజల సొంతింటి కల మాత్రం కలగానే మిగిలించారు.కొద్దిరోజులుగా ఆర్ఐ శ్రీలక్ష్మి అమాయక పేద ప్రజల ఇండ్లను భూమట్టం చేసి వారిని రోడ్డుపై పడేసిన వైనం చోటు చేసుకుంది కానీ. డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ అక్రమ కట్టడాలను అడ్డుకునేది ఎవరు????? జిహెచ్ఎంసి రెవెన్యూ అధికారులు ఎలాగైతే ఈ యొక్క పేద ప్రజల ఇండ్లను కూల్చివేశారో అదేవిధంగా డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ అధికార బలంతో ఎటువంటి పర్మిషన్లు లేకుండా కోర్ట్ స్టే ఆర్డర్ ఇచ్చినటువంటి. బాలాజీ నగర్ ప్రధాన రహదారిపై ఉన్న కార్తీక్ ప్రైడ్ గా పిలువబడే విశాల్ మార్ట్ పై లక్షలకు లక్షలు కిరాయిలు వసూలు చేస్తున్న రెడ్డి శెట్టి శ్రీనివాస్ పై వెంటనే ఉన్నత అధికారులు ఈ యొక్క అక్రమ నిర్మాణంపై చర్యలు తీసుకోవాలని పేదలకు ఒక న్యాయం పేరు పలుకుబడి ఉన్న వాళ్లకు ఒక న్యాయమా అని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## మహిళా భాగస్వామ్యంతోనే భారతదేశం అభివృద్ధి చెందుతుంది : ఎమ్మెల్యే కేపీ. వివేకానంద...



శ్రీ ప్రస్థానం కుత్బుల్లాపూర్ ప్రతినిధి : కొంపల్లిలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు...కొంపల్లి మున్సిపాలిటీ సాయి కృప అపార్ట్మెంట్స్ లో నాలుగో డివిజన్ కౌన్సిలర్ మాడం శెట్టి సువర్ణ కృష్ణ సాగర్ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలకు ఎమ్మెల్యే కేపీ వివేకానంద ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ. వివేకానంద గారు మాట్లాడుతూ మహిళలు లేనిదే మానవ మనుగడ లేదు, ఉనికి లేదు. నేటి సమాజంలో మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాలలో రాణిస్తున్నారని, రాణించాలని మహిళ భాగస్వామ్యం ఉన్న దేశాలే వేగంగా అభివృద్ధి చెందాయన్నారు. తల్లిదండ్రులు బాలికలను చదివించి వారిని ప్రయోజకులు చేసినప్పుడే వారి తరతరాలు ఎంతో అభివృద్ధి చెందుతాయన్నారు. ఇంట్లో మగ పిల్లలతో సమానంగా ఆడపిల్లలను పెంచినట్లయితే ఆ ప్రాంతం వేగంగా అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే కేపీ వివేకానంద గారిని కార్యక్రమ నిర్వాహకులు శాలువాతో ఘనంగా సత్కరించారు.అనంతరం వైద్య, విద్య, న్యాయ, రాజకీయ రంగాలలో విశేషంగా రాణిస్తున్న మహిళలను ఎమ్మెల్యే కేపీ.వివేకానంద గారు సత్కరించారు.ఈ కార్యక్రమంలో మహిళా కౌన్సిలర్లు శ్రీవిద్య, సరిత, కో ఆప్షన్ సభ్యులు మంగమ్మ, బిఆర్ఎస్ మహిళా నాయకురాలు సంగీతా రెడ్డి, మున్సిపల్ చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, కౌన్సిలర్లు సన్న రవి, కొంపల్లి బిఆర్ఎస్ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, సీనియర్ నాయకులు కృష్ణ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంఎంటీఎస్ రైలుకు ఘన స్వాగతం పలికిన 135 డివిజన్ బిజెపి నాయకులు..

శ్రీ ప్రస్థానం మల్కాజ్గిరి జిల్లా ప్రతినిధి : అల్వాల్ జిహెచ్ఎంసి పరిధిలోని వెంకటాపురంలో 135 డివిజన్ న్యూ భూదేవి నగర్ రైల్వే స్టేషన్‌లో జరిగిన ఎంఎంటీఎస్ రైలు ప్రారంభోత్సవ వేడుకలో పాల్గొన్న బిజెపి నాయకులు రైలు



రాగానే పూలు చల్లిభరత్ మాత కి జై, నరేంద్ర మోడీ నాయకత్వం వర్ధిలాలి, కిషన్ రెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు ఇవ్వడం జరిగింది.గత రాష్ట్ర ప్రభుత్వం సహకరించకున్నా, కిషన్ రెడ్డి చొరవ తోనే కేంద్రం ప్రభుత్వం సాధ్యమైందని అన్నారు. ఈ కార్యక్రమంలో డి.వెంకటేష్.అజయ్ రెడ్డి.ఉదయ్ ప్రకాష్.సుజాత.మల్లికార్జున్ గౌడ్.మల్లికార్జున్ యాదవ్.మహేష్ రాజ్. అజిత్.ఆంటోనీ రవి. పాల్గొన్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY PERUMALLA CHENNAKESHAVULU PRINTED AT UTTEJETHA PRINTERS,H. NO: 46/801BHUDHAWARPETA, KURNOOL DIST,-518001, ANDHRA PRADESH, INDIA . PUBLISHED AT. H.NO 43/217A, NR PETA, KURNOOL DIST, ANDHRA PRADESH, INDIA. EDITOR PERUMALLA CHENNAKESHAVULU RNI NO: APTEL 2020/80757